ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 08-04- 2025 | సంపుటి: 16 , సంచిక: 08, | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## నూతన ఎమ్మెల్సీల
# ప్రమాణ స్వీకారం..

### కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్



- బీజేపీ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య
- సీపీఐ నుంచి సత్యం, పీఆర్‌టీయూ శ్రీపాల్‌రెడ్డితో ప్రమాణం చేయించిన చైర్మన్ సుఖేందర్‌రెడ్డి
- హాజరైన కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నేతలు, మంత్రులు

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కొద్దిరోజుల క్రితం జరిగిన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్, ఎమ్మెల్యే కోటా శాసనమండలి ఎన్నికల్లో విజయం సాధించిన వారు సోమవారం ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. తొలుత బీజేపీ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికైన మల్క కొమురయ్య, పట్టభద్రులు ఎమ్మెల్సీగా ఎన్నికైన చిన్నమైల్ అంజిరెడ్డి, పీఆర్‌టీయూ తరపున గెలుపొందిన పింగిళి శ్రీపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ తరపున ఎన్నికైన అద్దంకి దయాకర్, ఎం.విజయశాంతి, కేతావత్ శంకర్‌నాయక్‌తోపాటు సీపీఐకి చెందిన నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ నరసింహాచార్యులు, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,

తరువాయి 2వ పేజీలో...




## వర్సిటీ క్యాంపస్ నుంచి
# బలగాల ఉపసంహరణ

- రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థుల విడుదలకు చర్యలు
- ఫేక్ ఫోటోలు, వీడియోల ప్రచారంపై కేసులు తప్పవు
- వర్సిటీ టీచర్లతో భేటీ అనంతరం భట్టి కమిటీ నిర్ణయం
- 400 ఎకరాల్లో పోలీసుల మోహరింపు ఉంటుంది
- సుప్రీంలో తేలేవరకు దాని యథాతథ స్థితిని కాపాడాలి
- కారణాలను వివరించిన మంత్రుల బృందం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విషయంలో ప్రభుత్వం కొన్ని ఉపశమన చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులను చల్లబర్చే నిర్ణయాలు తీసుకుంది. కంచ గచ్చిబౌలి స్థలం విషయంలో ఉద్యమించిన విద్యార్థులపై నమోదైన కేసులను సోమవారం ఉపసంహరించింది. యూనివర్సిటీలోని పోలీసు బలగాలను కూడా ఉపసంహరించుకుంది. అయితే కృత్రిమ మేథ(ఏఐ) ఆధారంగా తప్పుడు (ఫేక్) ఫోటోలు, వీడియోలు ప్రచారం చేసిన వారిపై మాత్రం కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. అలాంటి ఫొటోలు, వీడియోలను రూపొందించి ప్రచారం చేస్తున్న వారు ఎవరైనా, వారి వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించవద్దని, అందరిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

తరువాయి 2వ పేజీలో...

## డిమాండ్ గల కోర్సులపై
# దృష్టి సారించండి



- యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దాలి
- గ్రామీణ అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ
- స్కిల్ వర్సిటీ అధికారులకు మంత్రి దుద్దిళ్ల దిశా నిర్దేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** పారిశ్రామిక అవసరాలకనుగుణంగా అన్ని రంగాల్లో తెలంగాణ యువతను నైపుణ్యవంతులైన మానవ వనరులుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్‌ఐసీ)లో ఏర్పాటుచేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అటుపై యూనివర్సిటీ అధికారులతో జరిగిన సమీక్షలో వారికి దిశానిర్దేశం చేశారు. తెలంగాణను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామా మార్చాలన్న సంకల్పంతోనే తమ ప్రభుత్వం.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో ప్రతిభకు కొదవ లేదని.. మార్కెట్ అవసరాలకనుగుణంగా నైపుణాభివృద్ధిలో శిక్షణనిస్తే మరింత మెరుగవుతారని చెప్పారు. యూనివర్సిటీ కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు. పరిశ్రమల నుంచి ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని మంత్రి దుద్దిళ్ల కోరారు.

## గోదావరి-బనకచర్ల అనుసంధానంపై
# తెలంగాణ అభ్యంతరం

- ప్రాజెక్టు డీపీఆర్‌ను తెలంగాణకు ఇచ్చేందుకు ఏపీ ఓకే
- పెద్దవాగు ఆధునికీకరణ పనులకు ఏపీ సమ్మతి
- ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించబోమన్న 2 రాష్ట్రాలు
- బోర్డు సభ్యకార్యదర్శిపై విచారణ కమిటీ: బోర్డు నిర్ణయం



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న గోదావరి-బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ మరోసారి అభ్యంతరం వ్యక్తం చేసింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం ప్రాజెక్టును విస్తరించి.. ఈ అనుసంధానం చేపడుతున్నారని తప్పుబట్టింది. 1980లో బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం 10 వేల క్యూసెక్కుల (283 క్యూమెక్కుల) సామర్థ్యంతో పోలవరం కుడి, ఎడమ కాలువల నిర్మాణానికే అనుమతి ఉందని గుర్తు చేసింది. కానీ, ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా, ఎలాంటి సహేతుకత లేకుండా 2019లో 141వ టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ (టీఏసీ)లో ఒక్కో కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల (496 క్యూమెక్కుల)కు పెంచారని తెలిపింది. తాజాగా గోదావరి-బనకచర్ల అనుసంధానంలో భాగంగా 40 వేల క్యూసెక్కులకు పోలవరం కుడి ప్రధాన కాలువ పనులు చేపడుతున్నారని ఆక్షేపించింది. ఈ మేరకు సోమవారం జలసౌధలో జరిగిన గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశంలో తెలంగాణ అధికారులు తమ అభ్యంతరాలను లేవనెత్తారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతున్నందున.. తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని 2004-05లో చేపట్టారని, పోలవరం పూర్తయ్యాక దీనిని మూతపెట్టాలనేది ఒప్పందమని గుర్తు చేశారు. కానీ, తాడిపూడి కెనాల్ సామర్థ్యాన్ని 1400 క్యూసెక్కుల నుంచి 17 వేల క్యూసెక్కులకు పెంచే పనులు చేస్తున్నారని తెలిపారు. అయితే గోదావరి-బనకచర్ల అనుసంధానం (జీబీ లింక్) ప్రతిపాదనల దశలోనే ఉందని, ఇంకా డీపీఆర్ సిద్ధం కాలేదని ఏపీ అధికారులు చెప్పగా.. జీబీ లింక్‌లో భాగంగానే 2016లో చేపట్టిన పల్నాడు డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టును మళ్లీ చేపట్టారని తెలంగాణ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే రూ.1000 కోట్లకు పైగా పనులు పూర్తి చేశారని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## రాజ్యాంగ వ్యవస్థలను బీజేపీ
# నిర్వీర్యం చేస్తోంది

### ఈడీ పెట్టిన కేసుల్లో 96 శాతం విపక్ష నేతలపైనే

- టీపీసీసీ అధ్యక్షుడుమహేష్ గౌడ్ - దక్షిణాది రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి
- వీసీకే పార్టీ అధ్యక్షుడు తిరుమావళవన్
- రౌండ్ టేబుల్ భేటీలో పునర్విభజనను వ్యతిరేకించిన వివిధ పార్టీలు, సంఘాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనివలు పార్టీలు, ప్రజా సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బేగంపేట ప్లాజాహోటల్‌లో సోమవారం తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో 'పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన-దక్షిణ భారత భవిష్యత్తుపై' సదస్సు నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ అంశంపై అసెంబ్లీలో బిల్లు పెట్టేలా సీఎంతో మాట్లాడతామని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు కనీసం 35 శాతం అధికంగా నియోజకవర్గాలను పెంచాలని, లేదంటే మరో 25 ఏళ్ల పాటు పునర్విభజన అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా రాజకీయ పార్టీల మధ్య ఎలాంటి వైరుధ్యాలున్నా ఈ అంశంపై కలిసికట్టుగా పోరాటం చేస్తామన్నారు. మోదీ శాశ్వతంగా ప్రధానిగా ఉండాలనుకుంటున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామని, ఎంతవరకైనా వెళతామన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఆర్టీసీలో
# సమ్మె సైరన్!

### మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి కార్మికులు
### ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 7: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ప్రత్యక్ష సమ్మెకు దిగాలని ఆర్టీసీ సంఘాలు నిర్ణయించాయి.

తరువాయి 2వ పేజీలో...

## నెమళ్ల అరుపులు.. జింకల పరుగులు..
# అంతా ఉత్తదే

- ఫేక్ వీడియోలతో తప్పుడు ప్రచారం.. హైకోర్టుకు తెలిపిన సర్కారు
- కౌంటర్ దాఖలుకు రెవెన్యూ, అటవీ శాఖలకు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రజాకలం ప్రతినిధి):** కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమి వ్యవహారంలో కొన్ని దుష్ట శక్తులు పని గట్టుకుని తప్పుడు ప్రచారం సాగించాయని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. నెమళ్లు అరిచినట్లు.. జింకలు భయంతో పరిగెత్తినట్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంలో ఫేక్ వీడియోలు, ఫొటోలను సృష్టించి సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించింది. ఇలా తప్పుడు ప్రచారం చేసిన వ్యవహారంపై నివేదిక సమర్పిస్తామని హైకోర్టుకు చెప్పింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల్లో చెట్ల నరికివేతను అడ్డుకోవాలని, టీజీఐఐసీకి భూబదలాయించే జీవో 54ను కొట్టేయాలని, అక్కడ నేషనల్ పార్క్ అభివృద్ధి చేయాలని కోరుతూ వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు, శాస్త్రవేత్తలు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌లపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ యారా రేణుక ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. వట ఫౌండేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు ప్రారంభించారు. చెట్ల నరికివేత వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిందని.. ఏప్రిల్ 16న సుప్రీంకోర్టు మరోసారి విచారణ చేపట్టబోతోందని తెలిపారు. వివాదాస్పద ప్రాంతాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని సెంట్రల్ ఎంపవర్ కమిటీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. పర్యావరణ అనుమతులు, పర్యావరణ ప్రభావం ఎలా ఉంటుంది అని అధ్యయనం చేయడం వంటి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సైతం సుప్రీంకోర్టు ఆదేశించిందని

తరువాయి 2వ పేజీలో...

# నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి...

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రఘువీర్‌రెడ్డి, బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, రఘునందన్ రావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, మందుల సామేలు, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి,పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జీతంలో సగం పార్టీకి, ప్రజలకు: దయాకర్**

పార్టీ కోసం పని చేసిన తనను గుర్తుంచుకొని ఏఐసీసీ, టీపీసీసీ కలిసి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాయని, అందరి ప్రోత్సాహంతో పెద్దల సభకు వెళ్లడం తనకు సంతోషం కలిగిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య తాను వారధిలా ఉంటానన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని భావిస్తున్నానని, ఎమ్మెల్సీగా ప్రతి నెలా వచ్చే వేతనంలో 25 శాతాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. భవిష్యత్తులో మరో 25 శాతం వేతనాన్ని ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాలకు, తెలంగాణ సమాజానికి వెచ్చించే యోచనలో ఉన్నానని తెలిపారు. బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, దీనిపై శాసనమండలిలో ప్రశ్నిస్తానని అన్నారు. విద్యాసంస్థలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూములను అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని, వారిపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, విద్యావ్యవస్థకు సంబంధించిన సమస్యలపై పోరాటం చేస్తానని మరో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు.

**ఉపాధ్యాయుల గొంతుకనవుతా: శ్రీపాల్‌రెడ్డి**

శాసనమండలిలో విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ఉపాధ్యాయుల గొంతుకనవుతానని పీఆర్టీయూ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం సీపీఎసను రద్దు చేసేలా పోరాడతానని, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఆరోగ్య భద్రత కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

దీంతోపాటు ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించేందుకు, అన్నిరకాల గురుకుల, మోడల్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు పోరాడతానన్నారు. ఎస్ఎసఏ, కేజీబీవీ, ఆశ్రమ, సింగరేణి పాఠశాలల ఉపాధ్యాయునులకు మినిమమ్ టైం స్కేలు ఇప్పించేందుకు, మిగిలిపోయిన పండిట్, పీఈటీ, అప్‌గ్రేడేషన్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# వర్సిటీ క్యాంపస్ నుంచి బలగాల ఉపసంహరణ

మొదటి పేజీ తరువాయి...

సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల కమిటీ సచివాయు వర్సిటీ ఉపాధ్యాయులతో, ప్రజాసంఘాల ప్రతినిధులతో సమావేశమైంది. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబులతో పాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి, న్యాయశాఖ అధికారులు కూడా హాజరయ్యారు. వర్సిటీ అధ్యాపకుల సంఘం, పౌర సంఘాల ప్రతినిధులు పలు డిమాండ్లను మంత్రుల కమిటీ ముందు ఉంచారు. వర్సిటీలో బలగాల ఉపసంహరణ, విద్యార్థులపై కేసుల ఎత్తివేత అందులో ప్రధానమైనవి. కేంద్ర సాధికార కమిటీ క్యాంప్‌సను సందర్శించే ముందు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిలో నష్టాన్ని అంచనా వేయడానికి, జీవవైవిధ్య సర్వే నిర్వహణకు నిపుణులైన అధ్యాపకులు, పరిశోధకుల బృందానికి అనుమతి ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్లను నెరవేర్చిన తర్వాతే జేఏసీ నాయకులు మంత్రుల కమిటీతో భేటీ అవుతారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి స్పందిస్తూ, కేసుల తీవ్రతను తెలుసుకున్న తర్వాత వాటిని ఎత్తివేయడంపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. వర్సిటీ విజ్ఞప్తి మేరకే క్యాంప్‌సలో బలగాలను మోహరించామని, మళ్లీ వర్సిటీయే లిఖితపూర్వకంగా కోరితే తొలగిస్తామని తెలిపారు. సమావేశం ముగిసిన కాసేపటికే వర్సిటీ ఉపాధ్యాయ సంఘం, ప్రజా సంఘాల విజ్ఞప్తిని అనుసరించి, విద్యార్థులపై కేసులను ఎత్తేస్తున్నట్లు భట్టి ప్రకటించారు. పోలీసు బలగాలను ఉపసంహరించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జ్యుడీషియల్ రిమాండులో ఉన్న ఇద్దరు విద్యార్థుల కేసుల ఉపసంహరణకు తక్షణమే చర్యలు చేపట్టాలని నిర్దేశించినట్లు ప్రకటించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాము తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ బీజే రావుకు లేఖ రాశారు. 400 ఎకరాల్లో మినహా యూనివర్సిటీలో ఉన్న పోలీసు బలగాలను ఉపసంహరిస్తున్నామని, వర్సిటీలో శాంతి భద్రతల సమస్యను యూనివర్సిటీయే చూసుకోవాలని తేల్చిచెప్పారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల పహారా తప్పనిసరి అని స్పష్టం చేశారు. తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు, విద్యార్థులు సహా ఎవరినీ 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేమని చెప్పారు. విద్యార్థులు కోరిన విధంగా యూనివర్సిటీని సందర్శించడానికి మంత్రుల కమిటీ అనుకూలంగా ఉన్నప్పటికీ సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతున్న దృష్ట్యా న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికిప్పుడు రావడం కుదరదని స్పష్టం చేశారు. అయితే, విద్యార్థుల నుంచి సూచనలు, సలహాలు వినడానికి మంత్రుల కమిటీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మంత్రుల బృందాన్ని కలిసిన వారిలో వర్సిటీ అధ్యాపకులు సౌమ్య దేచమ్మ, శ్రీపర్ణ దాస్, భంగ్యా భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు కిరణ్ కుమార్, వి.సంధ్య, సజయ, ఇమ్రాన్ సిద్ధిఖీ తదితరులు ఉన్నారు.

**సమావేశానికి ముందు సీఎంతో మంతనాలు**

వర్సిటీ టీచర్లతో సమావేశానికి ముందు ఉదయం మంత్రుల బృందం సచివాలయంలోనే ఉన్న ముఖ్యమంత్రితో చర్చించింది. విద్యార్థుల విషయంలో ఎలా వ్యవహరించాలనే విషయమై నలుగురూ మాట్లాడుకున్నారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసుల నమోదుకు వెనుకాడవద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫేక్ పోస్టులపై ఇప్పటి వరకు నమోదైన కేసులు, న్యాయస్థానాల్లో విచారణ అంశాలను సీఎం ఆరా తీశారు. ఇందులో రాజకీయ నాయకులు, ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సినీ ప్రముఖుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు.

**పోలీసు బలగాలను ఉపసంహరిస్తున్నాం**

అధ్యాపక సంఘం విజ్ఞప్తి మేరకు వర్సిటీ నుంచి పోలీసు బలగాలను ఉపసంహరిస్తున్నామని డిప్యూటీ సీఎం వర్సిటీ వైస్ చాన్స్‌లర్ బీజే రావుకు రాసిన లేఖలో వెల్లడించారు. “హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్వయంప్రతిపత్తి, బోధన, పరిశోధనల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అచంచల విశ్వాసం ఉంది. యూనివర్సిటీలో శాంతి భద్రతలు, విద్యార్థులు, అధ్యాపకుల భద్రతకు క్యాంప్‌సలో పోలీసులను అందుబాటులో ఉంచాలంటూ ఈ నెల 2న మీ రిజిస్ట్రార్ ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు గతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయ జేఏసీ, పౌర సంఘం సభ్యుల విజ్ఞప్తికి స్పందించి కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిలో మినహా మెయిన్ క్యాంపస్ సమీపంలో పోలీసు బలగాలను ఉపసంహరించుకుంటున్నాం” అని వివరించారు. వీసీ నుంచి లిఖితపూర్వకంగా హామీ లభించిన తర్వాతే బలగాలను ఉపసంహరిస్తున్నట్లు భట్టి తెలిపారు.

**మీనాక్షి హాజరుపై చర్చ**

సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశానికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ హాజరవడం హాట్ టాపిక్‌గా మారింది. శనివారం మంత్రుల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఏ హోదాలో ఆమె పాల్గొన్నారని నిలదీశారు. గాంధీభవన్ ఉండగా ఆమె సచివాలయానికి వచ్చి మంత్రులతో పాటు సమీక్షించడమేంటని అన్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ సోమవారం ఆమె మంత్రుల కమిటీ సమావేశంలో పాల్గొనడం చర్చనీయంగా మారింది.

**కట్టడి చేయండి: డీజీపీ జితేందర్**

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని డీజీపీ జితేందర్ పోలీసు అధికారులను కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాల వల్ల కొన్ని సందర్భాల్లో ప్రజలు భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి వాటి కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ సోమవారం తన కార్యాలయంలో సమీక్షించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, సీఐడీ చీఫ్ శిఖా గోయెల్, శాంతి భద్రతల అదనపు డీజీ మహేష్ భగవత్ ఇతర ముఖ్య అధికారులు, కమిషనర్లు, ఎస్పీలు, డీసీపీలు పాల్గొన్నారు. 2024లో మొదటి అర్ధ భాగంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రంలో నేరాల సంఖ్య 4.9% తగ్గాయని సీఐడీ చీఫ్ శిఖా గోయెల్ వివరించారు. దొంగతనాలు మినహా అన్ని ప్రధాన నేరాలు తగ్గాయన్నారు. దర్యాప్తులో ఉన్న కేసుల పరిష్కారం 20.49 శాతం పెరిగిందని తెలిపారు.

**అటవీ శాఖ అధికారుల భేటీ**

కంచ గచ్చిబౌలి భూములపై అటవీ శాఖ అధికారులు అరణ్య భవన్‌లో సోమవారం కీలక సమావేశం నిర్వహించారు. అవి అటవీ భూములు కాదన్న విషయంలో స్పష్టత ఉన్నప్పటికీ వన్య ప్రాణుల రక్షణ అటవీ శాఖ పరిధిలోకి వస్తుండటంతో ప్రధానంగా ఆ అంశంపైనే చర్చించినట్లు సమాచారం. వివాదాస్పద భూముల్లో వన్య ప్రాణుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని న్యాయస్థానాలు ఆదేశించిన నేపథ్యంలో శాఖాపరంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. జింకలు మృతి చెందడం, గాయపడి జనావాసాల్లోకి వస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వాటిల్లో వాస్తవికత ఎంత అన్న దానిపై నివేదికలు రూపొందిస్తున్నారు. ఆ ప్రాంతంలో కుక్కల దాడిలో జింకలు గాయపడటం, మృతి చెందడం అప్పుడప్పుడూ జరుగుతున్నదే అయినప్పటికీ వర్సిటీ వివాదం నేపథ్యంలో వాటి రక్షణకు ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో అనుసరించనున్న విధానాలపై అటవీ శాఖ అధికారులు సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తోంది

మొదటి పేజీ తరువాయి...

మోదీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని, ఈడీ పెట్టిన కేసుల్లో 96 శాతం ప్రతిపక్ష పార్టీల నేతలపై ఉన్నాయన్నారు. కేంద్రం గత 11 ఏళ్లలో తెలంగాణకు ఇచ్చింది ఏమిటంటే సున్నా అని ఎద్దేవా చేశారు. తమిళనాడు వీసీకే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, చిదంబరం ఎంపీ తొల్.తిరమావళవన్ మాట్లాడుతూ పునర్విభజన కుట్రలపై దక్షిణాది రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోదీ, అమిత్ షా ఆర్ఎసఎసలో పెరిగిన వాళ్లని, ఆ సంస్థ ప్రణాళికలను ముందుకు తీసుకువెళ్లేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. దళితులు, ఆదివాసీలు, ముస్లింల ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలను విభజన చేసి, అశాస్త్రీయంగా వాటి సరిహద్దులు మార్చడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తమిళనాడు విల్లుపురం ఎంపీ డీ రవికుమార్ మాట్లాడుతూ పునర్విభజనతో దక్షిణాదిలో 35 సీట్లు పెరిగితే, ఒక్క బిహార్‌లోనే 39 సీట్లు పెరుగుతాయన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 80నుంచి 140కి పెరిగే అవకాశం ఉందన్నారు. ఇదే జరిగితే యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఏం అనుకుంటే అది జరిగే ప్రమాదం ఉందన్నారు. జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ పునర్విభజన వెనక దక్షిణాది రాష్ట్రాల ప్రజాస్వామిక ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనే కుట్ర ఉందన్నారు. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు 30 శాతం నిధులు వస్తే ఉత్తరాది రాష్ట్రాలకు 250 శాతం ఖర్చుపెడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, సీపీఐ కార్యదర్శి పశ్యపద్మ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు కె.గోవర్ధన్, దళిత బహుజన ఫ్రంట్ నాయకుడు కొరివి వినయ్ కూడా ప్రసంగించారు.

గోదావరి-బనకచర్ల అనుసంధానంపై

# తెలంగాణ అభ్యంతరం

మొదటి పేజీ తరువాయి...

**పెద్దవాగు ఆధునీకరణ చేపట్టాలి..**

గోదావరిపై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగు శాశ్వత పునరుద్ధరణ కోసం రూ.92.50 కోట్లు అవుతాయని, ఈలోగా తాత్కాలిక మరమ్మతులకు రూ.15 కోట్లు అవసరమని తెలంగాణ గుర్తు చేసింది. దీంతో ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టు ఉన్న మేరకు నిష్పత్తిని అనుసరించి నిధులు చెల్లించడానికి ఏపీ సుముఖత వ్యక్తం చేసింది. ఇక గోదావరి బేసిన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులను జీఆర్ఎంబీకి అప్పగించేందుకు తెలుగు రాష్ట్రాలు మరోసారి నిరాకరించాయి. షరతుల్లేకుండా ప్రాజెక్టులను అప్పగించే అంశాన్ని ఏమైనా పరిశీలిస్తారా అని ఏపీని బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్ కోరగా... అటువంటి ప్రసక్తే లేదని తెలిపింది. తెలంగాణ మాత్రం ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగును మాత్రమే అప్పగిస్తామని చెప్పింది. ఇక అనుమతి లేని ప్రాజెక్టుల జాబితాలో తెలంగాణలో 11, ఏపీలో 4 ఉన్నాయని, డీపీఆర్‌లను ఎప్పట్లోగా దాఖలు చేస్తారని బోర్డు ప్రశ్నించింది. అయితే తాము ఇప్పటికే రెండు ప్రాజెక్టులను తొలగించాలని కోరామని తెలంగాణ తెలిపింది. 9 ప్రాజెక్టుల డీపీఆర్‌లను దాఖలు చేశామని, ఐదింటికి టీఏసీ అనుమతి వచ్చిందని, ఒకటి పరిశీలనలో ఉందని వివరించింది.

**నిజ నిర్ధారణకు త్రిసభ్య కమిటీ..**

గోదావరి బోర్డు సభ్యకార్యదర్శి అళగేషన్ వ్యవహార శైలిపై తెలుగు రాష్ట్రాల అధికారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఉత్తర ప్రత్యుత్తరాల్లో ఆయన భాష, మహిళా ఉద్యోగినుల పట్ల అనుచిత వైఖరిపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వాస్తవాలు తెలుసుకునేందుకు తెలంగాణ, ఏపీ అంతరరాష్ట్ర వ్యవహారాల చీఫ్ ఇంజనీర్లతోపాటు బోర్డుకు చెందిన ఒక సభ్యుడితో త్రిసభ్య కమిటీని వేయాలని జీఆర్ఎంబీ నిర్ణయించింది. సభ్య కార్యదర్శి వ్యవహారశైలితోపాటు పాలన వ్యవహారాలు, ఆర్థిక అంశాలపై కూడా ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్, అంతరరాష్ట్ర విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్, గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్యం ప్రసాద్, ఏపీ ఈఎన్‌సీ (ఇరిగేషన్) ఎం.వెంకటేశ్వరరావు, అంతరరాష్ట్ర విభాగం చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్‌రావు హాజరయ్యారు.

# నెమళ్ల అరుపులు.. జింకల పరుగులు.. అంతా ఉత్తదే

మొదటి పేజీ తరువాయి...

గుర్తు చేశారు. వివాదాన్ని సుప్రీంకోర్టు పరిశీలిస్తున్న నేపథ్యంలో హైకోర్టు ఎదుట ఉన్న పిటిషన్‌లను వాయిదా వేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఇంకా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాల్సి ఉందని, సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని చేపట్టినందున హైకోర్టు ఎదుట ఉన్న పిటిషన్‌లను వాయిదా వేయాలని కోరారు. రాష్ట్ర అటవీ శాఖ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొంత మంది తప్పుడు ప్రచారానికి తెర తీశారని, ఫేక్ వీడియోలు, ఫొటోలతో నెమళ్లు అరుస్తున్నట్లు.. జింకలు పరిగెత్తుతున్నట్లు తప్పుడు కథనాలు అల్లారని, దీనిపై ప్రభుత్వం తరఫున నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అన్నివర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. కౌంటర్‌లు, నివేదికలు దాఖలు చేయడానికి అన్ని శాఖలకు అనుమతిస్తున్నామని, రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖలు ఈ నెల 24 వరకు దాఖలు చేయాలని పేర్కొంది. విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ప్రస్తుతం ఉన్న పిటిషన్లలోని డిమాండ్లతోనే కేఏ పాల్ తాజాగా మరో పిల్ దాఖలు చేశారు. సదరు భూమి అటవీప్రాంతానికి చెందినదని.. దాన్ని రూ.75 కోట్లకు ఎకరం చొప్పున వేలం వేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

మొదటి పేజీ తరువాయి...

సమ్మె కారణంగా మే 7వ తేదీ మొదటి షిఫ్ట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు విధుల్లో ఉండరని జేఏసీ ప్రకటించింది. ఆర్టీసీ కార్మికులకు సంబంధించి 21 అంశాలను ప్రస్తావిస్తూ.. వాటిని పరిష్కరించాలని, లేదంటే తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామంటూ జేఏసీ నేతలు జనవరి 27న ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. కార్మికులతో చర్చలు జరపాల్సిందిగా పేర్కొంటూ లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారులు కూడా ఆర్టీసీ యాజమాన్యానికి గతంలో లేఖ పంపారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా చర్చలకు హాజరు కావడం లేదని చివరి నిమిషంలో ఆర్టీసీ అధికారులు సమాచారం పంపించారు. ఆ తర్వాత మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నేతలు కోరినా.. ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సోమవారం జేఏసీ నేతలు లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద సమావేశమై సమ్మె తేదీని ప్రకటించారు.

**స్పందన రానందునే సమ్మె..**

కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్చిన సమ్మె నోటీసుపై ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన రాలేదని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో-చైర్మన్ హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ఎన్ని రకాలుగా ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. సోమవారం లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు జేఏసీ పిలుపునివ్వగా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ నిరసనలో పాల్గొనకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయని అన్నారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేశారని, దీనిని జేఏసీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అక్రమ అరెస్టులు, కార్మికులపై అణచివేతలు ఇలాగే కొనసాగిస్తే మెరుపుసమ్మె చేపడతామని హెచ్చరించారు. కాగా, సమ్మె నోటీసులో ఆర్టీసీ జేఏసీ ప్రధానంగా 21 అంశాలను ప్రస్తావించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ, 2017 వేతన సవరణ జవరణ జరిగినా... ఇప్పటివరకు ఎరియర్స్ అందకపోవడం, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ ఫిక్సేషన్లు జరపకపోవడం, 2021 వేతన సవరణ కాలపరిమితి అయిపోయినందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవడం వంటి అంశాలను నోటీసులో జేఏసీ పేర్కొంది.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఏప్రిల్ 7



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం బస్టాండ్ వద్ద స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంజా ధర్మా మాట్లాడుతూ, “1980 ఏప్రిల్ 6న శ్రీ అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన స్థాపితమైన బీజేపీ పార్టీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక అని, గత నాలుగు దశాబ్దాలలో పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది” అన్నారు. ప్రస్తుతం భారత రాజకీయ రంగంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం, విశ్వాసం-అభివృద్ధి-సుదీర్ఘ దృష్టి అనే నినాదంతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో మరింత శక్తివంతంగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిపాలనా విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చేయడం లక్ష్యంగా సమావేశాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, సి హెచ్.వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరీ శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపురం గ్రామం డబల్ ఇళ్ళ నిర్మాణంపై విచారణ జరిపించాలి..

తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజాకలం న్యూస్):





కేశవాపురం గ్రామంలో 2021 వ సంవత్సరం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరాయని ఆ బెడ్ రూముల్లో నివాసముంటున్న పేదలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవిస్తున్నారని నాసిరకమైన సిమెంట్ ఐరన్ బ్రిక్స్ తదితర మెటీరియల్ వలన ఇల్లు మొత్తం బీటలు వచ్చాయని తమకు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ గ్రామంలో 20 డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం 2021 సంవత్సరంలో చేపట్టారని 2022 చివరిలో గ్రామంలో ఉన్న నిరుపేదలకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఇల్లు ఇచ్చారని ఆ ఇండ్లలో నివాసం ఉండాలి అంటే చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని స్లాబ్ యొక్క పై పెచ్చులు ఊడిపోతున్నాయని ఆదివారం మధ్యాహ్నం సమయంలో పైళ్ల మాధవి అనే మహిళలకు చెందిన మెట్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నాసిరకమైన వస్తువులను ఉపయోగించి ఇల్లు నిర్మాణం చేయటం వల్ల ఈ దుస్థితి వచ్చిందని వారు ఆరోపించారు తక్షణమే ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అందుకు బాధ్యులైన కాంట్రాక్టర్లు మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి డి శ్రీనివాస రావు బాధిత మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత రక్షణకు కరాటే అవసరం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం):వ్యక్తిగత రక్షణకు కరాటే అవసరమని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపుర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ అధ్వర్యంలో మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపుర్ గడి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబర్చారు.. ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యను విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగపడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపుడు వేలు నిర్వీర్యం చేసినంత మాత్రాన మార్గం మర్వం.. ఖబడ్దార్

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్**



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం):భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్లలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సజ్జు, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల**



మంగపేట ఏప్రిల్ 07 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో సోమవారం రోజునా ఎఫ్ ఎస్ సి ఎస్ వరి ధన్యం కొనుగోలు కేంద్రాము పి ఎ సి ఎస్ చైర్మన్ తోటా రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల సత్యం పాల్గొని మాట్లాతూ.. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు సేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో ఐఎన్టిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి మైపా లాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ రామచంద్రం, మండల యూత్ నాయకులు ఎల్ పి కిరణ్,శానం శంకరయ్య,గ్రామరైతులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి

**- పెద్దపల్లిలో క్రైస్తవుల శాంతి ర్యాలీ**

పెద్దపల్లి, ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై నిజనిర్ధారణ చేయాలని కోరుతూ పెద్దపల్లి పట్టణ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం సాయంత్రం శాంతి ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాలకు మతం కన్నా మానవత్వమే ముఖ్యమని అన్నారు.ఆయన అనాథ పిల్లలను



చేరదీసి విద్యను నేర్పించడమే కాకుండా వారి వివాహాలు కూడా జరిపించారని కొనియాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కుల నిర్మూలనకు పాటుపడుతూ మనుషులను మతంతో కాకుండా మానవత్వంతో చూడాలని ఆయన బోధించేవారని గుర్తు చేశారు.ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ కొనసాగింది.అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు మరియు క్రైస్తవులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం లో అక్రమకట్టడాలను తొలగించాలని

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా

భీమారం ఏప్రిల్ 7 (ప్రజా కలం ప్రతినిధి)

భీమరం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాలలో కొందరు అక్రమంగా కట్టడాలు నిర్మించారని వాటిని తొలగించి వాటి స్థలం లో నూతన మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించే వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మరియు 30 పడకల ఆసుపత్రి భవనానికి ఉపయోగించుకోవాలని గ్రామస్తులు కోరారు గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాలనుండి ప్రభుత్వం భూమిని ఖర్చు పెట్టుకొని సదును చేసి రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పరచుకున్నారు ఇప్పుడు దీని స్థానంలో ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే ప్రజలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయని అందువల్ల అక్రమ కట్టడాలను కూల్చివేసి వాటి స్థానంలో 30 పడకల ఆసుపత్రి ఇంకా తదితర కార్యలయాలు నిర్మించుకోవడానికి స్థలం అనుకూలంగా ఉంటుందని గ్రామం లోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇది వరకు గ్రామస్థులు చెప్పిన తహసీల్దార్ వాటిని కూల్చకపోవడం తో సోమవారం ఉదయం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట గ్రామస్తులు అన్ని కుల





సంఘాలు నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టారు అనంతరం స్థానిక ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడంతో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేశారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అధిక ప్రాధాన్యత

**- సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు**

**- సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్ఈ**



పెద్దపల్లి,ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పెద్దపల్లి సర్కిల్ విద్యుత్ శాఖ పనిచేస్తోందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు స్పష్టం చేశారు.సోమవారం జరిగిన సర్కిల్ స్థాయి సమీక్షా సమావేశంలో ఏఈ, ఏడిఈ, డిఈలతో పాటు అన్ని విభాగాల విద్యుత్ అధికారులకు ఆయన పలు కీలక సూచనలు చేశారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తినా వెంటనే స్పందించి పునరుద్ధరించాలని సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్తులో లోడ్ పెరిగే అవకాశం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి,వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని లేదా వాటి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. అంతేకాకుండా,విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైన్ ద్వారా సరఫరా అందించేందుకు కొత్త ఇంటర్ లింకింగ్ లైన్ల ఏర్పాటు పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.గత ఆర్థిక సంవత్సరంలో అత్యధిక రెవిన్యూ వసూళ్లు సాధించినందుకు పెద్దపల్లి సర్కిల్‌ను మాధవరావు ప్రత్యేకంగా అభినందించారు.16 సర్కిళ్లలో మొదటి స్థానం దక్కించుకోవడం పట్ల అధికారులను,ఓ అండ్ ఎం సిబ్బందిని ప్రశంసించారు. వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో పెండింగ్ దరఖాస్తులు తక్కువగా ఉండటం మరియు వాటిని వేగంగా పరిష్కరించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రైతులందరికీ అందుబాటులో ఉంటూ, వ్యవసాయ కనెక్షన్లను తక్షణమే మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో వినియోగదారుల సమస్యలు,పెండింగ్ పనులు తదితర అంశాలపై కూడా చర్చించారు.ఈ సమావేశంలో ఏఈ, ఏడిఈ, డిఈలతో పాటు అన్ని విభాగాల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# ఐఎంఏ క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజయం

**- విజేతగా నిలిచిన పోలీసులకు ఎమ్మెల్యే బహుమతి ప్రదానం**

పెద్దపల్లి,ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది.ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు హాజరయ్యారు.టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.మొదటి విజేతగా నిలిచిన పెద్దపల్లి పోలీస్ జట్టుకు రూ.50 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.అలాగే,రెండో స్థానంలో నిలిచిన వ్యవసాయ పశు వైద్య బృందం జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.బిజీ లైఫ్‌లో ఉండే ఉద్యోగులకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని ఆయన కొనియాడారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులను ఆయన అభినందించారు.ఉద్యోగ విధులకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.కాలానుగుణంగా క్రీడా రంగంలో మార్పులు వస్తున్నాయని,ప్రస్తుతం బ్యాట్స్‌మెన్‌కు




అనుకూలంగా పరిస్థితులు మారుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,రన్నరప్‌గా నిలిచిన వ్యవసాయ పశువైద్య బృందం రాబోయే పోటీల్లో విజేతగా నిలిచేందుకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. పోలీసులు ఉద్యోగరీత్యా ఫిట్‌గా ఉంటారని,వారు విజేతలుగా నిలవడంలో ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్,డీఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,డీఏఓ ఆదిరెడ్డి,ఏడీఏ శ్రీనాథ్,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్,కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దారి మూసివేతతో ప్రజల అవస్థలు

**- రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి**

పెద్దపల్లి,ఏప్రిల్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం పక్కనుంచి పాత బజారుకు వెళ్లే ప్రధాన రహదారిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రహదారిని తక్షణమే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ,సంస్థ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం రాజేష్ పటేల్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కనుంచి పాత బజారుకు వెళ్లే ప్రధాన రహదారి ఉండేదని,గతంలో ఈ మార్గం గుండా ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేవారని,



ప్రస్తుతం రహదారిని మూసివేయడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్లు వెడల్పు చేయకపోవడం వల్ల ట్రాఫిక్ మరింత జఠిలమవుతోందని ఆయన పేర్కొన్నారు.ప్రజలు మరియు బాటసారుల యొక్క ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మూసివేసిన రహదారిని వెంటనే తెరవాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ సమస్యపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రంతో పాటు మూసివేసిన రహదారికి సంబంధించిన ఫోటోను కూడా కలెక్టర్‌కు అందజేసినట్లు రాజేష్ పటేల్ తెలిపారు.ఈ విషయంపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ ఆర్ ఉమాసాగర్**

ఎండపల్లి, ఏప్రిల్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన మృతుడు జక్కుల రమేష్ తండ్రి మల్లయ్య వయస్సు 41 సంవత్సరాలు కులం యాదవ స్తంభంపల్లి గ్రామం అను అతడు గత పది సంవత్సరాల నుండి మద్యం కి బానిసై తన జీవితంపై



విరక్తి చెంది తేదీ 4.4.2025 రోజున పురుగుల మందు తాగి ఆత్మ హత్య ప్రయత్నం చేయగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాల లో అడ్మిట్ చేయగా తేదీ 6.4.2025 రోజున రాత్రి 7.10 గంటలకు చికిత్స పొందుతూ చనిపోయినాడు అని మృతుడి భార్య జక్కుల వనిత స్తంభంపల్లి అను ఆమె దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం) :రెండు రోజుల క్రితం మృతి చెందిన ఓ అనాధ శవానికి సోమవారం పోలీస్, మున్సిపల్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సూచన మేరకు ప్రభుత్వ హాస్పిటల్లో అనాధ వ్యక్తి గత రెండు రోజుల కింద చనిపోయినందున అతని బంధువులు ఎవరు లేనందున మున్సిపల్ తరఫున అనాధ శవంను ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, రైటర్ ధనంజయ్ ముజీబ్, నిజాం,అశోక్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయిన ఆదర్శ్

ఎండపల్లి, ఏప్రిల్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన బత్తిని ఆదర్శ్ మార్చి 02 వ తేదీ అధివారం రోజున హ్యాండ్బాల్ అసోసియేషన్ తెలంగాణ ( హెచ్ ఎ ఐ ) ఆద్వర్యం లో హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరిగిన సెలెక్షన్ ట్రయాల్స్ సబ్ జూనియర్ బాలుర విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వద్లూరి రాజేందర్, జిట్టబోయిన శ్రీను, తెలిపారు తను ఈ ఏప్రిల్ 08 నుండి 12 వ తేదీ వరకు ఒడిశా లో జరిగే సబ్ జూనియర్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటాడు. తన ఎంపిక పట్ల పాఠశాల పిడి భూమేష్, ఎంఈఓ గుండేటి రామచంద్రం, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, మాజీ సైనికులు మూదుగంటి వెంకటరమణారెడ్డి ఓజ్జల మహేష్, ఎండి ఆఫీజ్, ట్రెసిలర్ శ్రీను, సంయుక్త కార్యదర్శి అశోక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్ . జైనపురం సాయికుమార్, మౌనిక, సన ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.




## నూతన కమిటీకి సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం) :పట్టణంలోని కాశీ బాగ్ హనుమాన్ దేవాలయం నూతన కమిటీ అధ్యక్షుడిగా యామ రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్, కాశీ బాగ్ హనుమాన్ ఆలయంలో దీక్ష గురు స్వాములు,స్వాములు కాశి బాగ్ హనుమాన్ ఆలయ అధ్యక్షులుగా నియామకమైన రంజిత్ ను మర్యాదపూర్వకంగా శాలువతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు.

## ఆత్మకూరులో జై సంవిధాన్

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం):జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జువ్వాడి కృష్ణ రావు మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆత్మకూర్ గ్రామం నుండి ఆత్మనగర్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు.



## నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి వివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) డిమాండ్ చేసింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయిద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జెనోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది. ఈ లేఖకు ఛత్తీస్‌గఢ్ సీఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేధ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి. నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు. ఇవన్నీ ఒకవైపు సాగుతుండగా నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఏటీఎంలు ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004-2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. 1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ ఛత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీల వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు. మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం - మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి. ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూప్ మిగిలిన సంస్థలతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరఫున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు. 2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల పై నిషేధం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది. కొన్నిసార్లు ప్రభుత్వం తరఫున వచ్చిన ప్రకటనలు మోసపూరితమైనవిగా మావోయిస్టులు ప్రకటించిన సందర్భాలున్నాయి. కానీ, ఏదీ పక్కాగా ముందుకు వెళ్లలేదు. లేఖలకే పరిమితమైంది. ఇప్పుడు తాజాగా ఈ చర్చల అంశం మరోసారి ముందుకొచ్చింది. నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)తో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. అయితే మావోయిస్టుల లేఖ ప్రామాణికతను ఇంకా ధృవీకరించాల్సి ఉందని మీడియాకు చెప్పినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క బుల్లెట్ కూడా పేల్చాలని అనుకోవడం లేదని, అందుకే పునరావాస విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామని మరోసారి చెప్పదలుచుకున్నాను. చాలా మంది (నక్సల్స్) లొంగిపోయారు, వారి జీవితాలను సుస్థిరంగా ఉంచే ప్రయత్నంతో పునరావాసం కల్పిస్తున్నాం చెప్పారు. పోలీసు శిబిరాల ఏర్పాటును ఆపాలని మావోయిస్టులు కోరుతున్నారు. ప్రభుత్వ పోలీసు శిబిరాలు ఏర్పాటు చేయడం ఆపేస్తే యుద్ధం ఆగిపోయినట్టే విరమిస్తామని మావోయిస్టులు చెబుతున్నారు. మీరు విరామం ఇవ్వాలనుకుంటున్న ఈ యుద్ధం లాంటి పరిస్థితి ఏమిటి? యుద్ధ వాతావరణం లేదు... మీరు (మావోయిస్టు) నిజంగా చర్చ కోరితే మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల కోసం మీరు ఒక వ్యక్తిని లేదా కమిటీని పంపవచ్చు లేదా మీకు నచ్చిన ఛానల్‌ను ఎంచుకోవచ్చు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ అస్పత్రి వైద్యురాలుకి సన్మానం



మేడిపల్లి ఏప్రిల్ 7 ( ప్రజా కలం ప్రతినిధి) జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మేడిపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య కేంద్రంలో నిధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమాదేవికి జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా విలువైనదని వైద్యులు భగవంతునితో సమానమని ధనికులు పేదవారు అని తేడా లేకుండా అందరిని సమానంగా సమానంగా వైద్యం అందించేవారు వైద్యులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక పిఎంపి ఆర్ఎంపి వైద్యులు దాసరి కృష్ణ బక్కురి నరేష్, చిరంజీవి, రాజేష్ , ప్రశాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు



### జమాతే ఇస్లామీ హింద్ డాక్టర్ స్వీతీ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం) :ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల ఐ ఎం ఏ, మెట్ పల్లి ఐ ఎం ఏ అబ్స్టేట్రిషన్ గైనకాలజిస్ట్ సొసైటీ కె ఎం ఓ జి ఎస్, జమాతే ఇస్లామీ హింద్ వుమెన్స్ వింగ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని కోరుట్ల మెట్ పల్లి ఐఎంఏ, కె ఎం ఓ జి ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. కరోనా అనంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అత్యంత అవసరమ్మైన్న ఈ సమయంలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతో అభినందనీయం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, ప్రజలకు నిపుణులచే వైద్య సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సేవలతోపాటు సామాజిక సంస్థలు ముందుకు వచ్చి ఈ విధంగా సేవలందించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా సామాన్య ప్రజలకు, పేదవారికి వారికున్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం. ఇటువంటి సేవలు అందించడం ద్వారా జమాతే ఇస్లామీ హింద్ సమాజంపై చూపుతున్న సహానుభూతి, బాధ్యతాభావం అభినందనీయం అని అన్నారు. ఆర్థికంగా వెనుకబడ్డవారు ప్రైవేట్ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉండగా, ఇలాంటి ఉచిత శిబిరాలు వారికి ఒక ఆశగా మారుతున్నాయి. ఇది నిజంగా సామాజిక బాధ్యతకు గొప్ప ఉదాహరణ అని ఆయన జమాతే ఇస్లామీ హింద్ సభ్యులను, వైద్య బృందాన్ని, శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత మందులను జువ్వాడి పంపిణి చేశారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవన్నీ పురస్కరించుకొని కోరుట్ల కింగ్స్ గార్డెన్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు అని క్యాన్సర్ స్క్రీనింగ్ లో 200 మంది, బ్రెస్ట్ స్క్రీనింగ్ లో 200 మంది, గర్భాశయ స్క్రీనింగ్ లో 100 మంది, బోన్ డెన్సిటీ టెస్ట్ లో 200 మందికి టెస్టులు నిర్వహించడం జరిగింద అని కంటి వైద్యులు దంత వైద్యులు జనరల్ ఫిజీషయన్లు ఈసీజీ షుగర్ టెస్ట్ హిమోగ్రామ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు సర్జన్లు గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు అని కె ఎం ఓ జి ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ రావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఐ ఎం ఏ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ జోత్స్న, డాక్టర్ శృతి, డాక్టర్ అనురాధ జగదీష్, డాక్టర్ తృప్తి, డాక్టర్ అనురాధ వేణుగోపాల్, డాక్టర్ మధు శ్రీ, డాక్టర్ నరేష్, డాక్టర్ ఇంద్రానిల్, డాక్టర్ గీత ఇంద్రనీల్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ మహాదేవ్, డాక్టర్ రమేష్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ మనోజ్, డాక్టర్ సోమేశ్, కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు తాజా మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హింద్ ఉమెన్స్ విగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా తల్లీ కోడుకు మృతి

### - గొడవకు దిగిన మృతువుల బందువులు

### - రుద్రంగి మండలకేంద్రంలో ఉద్రిక్తత - సీఐ రాకతో సద్దుమనిగ వివాదం







రుద్రంగి, ఏప్రిల్ 07, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కాదాసు పుష్పలత (35) అనే మహిళ గత శుక్రవారం తన ఇంట్లో చపాతీలు చేసి ఆమె కొడుకు నిహాల్ తేజ్(6) తో కలిసి తిన్నారు. అదే రోజు రాత్రి ఒంటిగంట సమయంలో నిహాల్ తేజ్ కు వాంతులు అవగా దగ్గరలో ఉన్న ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్ళారు. అలాగే రాత్రి రెండు గంటల ప్రాంతంలో మృతురాలు పుష్పలతకు వాంతులు కాగా గ్రామంలోని ఆర్ఎంపి వద్ద చికిత్స తీసుకున్నారు. మరుసటి రోజు మృతుడు నిహాల్ తేజ్ కు ఫిట్స్ రాగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మరియు మృతురాలు తో కలిసి కోరుట్లలోని ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడ నుండి జగిత్యాల లోని ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడినుండి మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ స్టార్ హాస్పిటల్ పరిస్థితి విషమించడంతో మృతుడు నిహాల్ తేజ్ వరంగల్ ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ నిహాల్ తేజ్ తేదీ సోమవారం మృతి చెందాడు. అలాగే మృతురాలు కాదాసు పుష్పలత పరిస్థితి విషమించడంతో గత శనివారం రాత్రి 11:30 కి కరీంనగర్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ పుష్పలత ఆదివారం మృతి చెందగా మృతుల మరణం పైన అనుమానం ఉన్నదని మృతురాలి అన్న పాలెం శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు పై అనుమానాస్పద మరణముగా కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని ఎస్ఐ సిరిసిల్ల అశోక్ వెల్లడించారు. కాగా మృతురాలు బంధువులు ఇది ముమ్మాటికి హత్యేనని, ఇంటిమీదికి దాడికి ప్రయత్నం చేసారు. సిఐ వెంకటేశ్వర్లు కలగజేసుకొని పోస్టుమార్టం రిపోర్టు వచ్చాక ఇది హత్యేనని తేలితే తప్పకుండ భాద్యులపై చర్యలు తీసుకుంటామని నచ్చచెప్పే ప్రయత్నం చేసిన ఖచ్చితంగా అత్తింటివారిని మాకు అప్పగించాలని లేకుంటే నానా హంగమా చేస్తానని అనడంతో సీఐ వారికి నచ్చచెప్పేగా గొడవ విరమించారు. మృతుల అంతిమక్రియలు నేడు జరగునున్నాయి.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్ పంపిణి..

### - సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - రామగుండం మున్సిపల్ కమిషనర్ జే. అరుణశ్రీ



గోదావరిఖని, ఏప్రిల్ 07: (ప్రజా కలం ప్రతినిధి) ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్ బి ఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ 2.00 లక్షల చెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు, ఆర్ పి లు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయినప్పటికీ బీమా సొమ్ము ఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు. ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ. 2 లక్షల భీమా తో పాటు మరో రూ. 20 అదనంగా చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి,సిబ్బంది వసుధ, శంకర్, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మంథని లింగయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఫుటబాల్ జట్టుకు ఎంపికైన

## శరణ్యకు ప్రభుత్వ విప్ చేయూత



ఎండపల్లి ఏప్రిల్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన బైకని శరణ్య జాతీయ ఫుట్‌బాల్ జట్టు కు ఎంపికైన సందర్భంగా ప్రోత్సాహ బహుమతిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5000 రూపాయలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ద్వారా అందజేయటం జరిగింది. ఈ సందర్బంగా భవిష్యత్తులో ప్రభుత్వ స్పోర్ట్స్ కోటాలో సహాయం చేస్తానని ఎమ్మెల్యే మాట ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎండపల్లి గ్రామస్తులు రవీందర్ రెడ్డి, బూరగడ్డ శీను, మన్నే జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా కంతి మోహన్ రెడ్డి



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాకలం) :మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజెల్లి రామ్ దాస్, కోశాధికారీగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికీ ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

## గోదావరి నదిలో వ్యక్తి మృత దేహం లభ్యం

### - పంచనామ నిర్వహించి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్

ఎండపల్లి, ధర్మపురి ఏప్రిల్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గోదావరి నది లో సోమవారం రోజున తేదీ 7.4.2025 ఉదయం 8 గంటల ప్రాంతంలో రాయపట్నం గోదావరి నీటిలో ఒక మగ శవం కనిపించింది. అట్టి శవం



ఆచూకీ తెలుపగ, మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ అలీ అహ్మద్ అను అతను వచ్చి మృతుడు తన కొడుకు అని ఆయన పేరు మహమ్మద్ హాషాం అహ్మద్ వయస్సు 45 సంవత్సరాలు అని అతను గత కొన్ని రోజులుగా ఫైనాన్స్ విషయంలో బాధపడు తూ నిన్నటి రోజు ఇంటి నుండి వచ్చి రాయపట్నం నీటిలో దూకి చనిపోయినట్టు ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, పంచనామ నిర్వహించి తదుపరి దర్యాప్తు ప్రారంభించి నట్లు ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

## నిత్యావసర సరుకుల పంపిణి

రాయికల్ ఏప్రిల్ 07 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ పట్టణం కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్ శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం ను పురష్కరించుకుని మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోపోయి మరియు భర్త మరణంతో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉన్న సంకే లక్ష్మి ఇద్దరు పిల్లలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమె కు నిత్యావసర సరుకులు 25 కిలోల బియ్యం బస్తా మరియు కూరగాయల నూనె తదితర వస్తువులు పంపిణి చేశారు వేడుకల పేరా డబ్బులు వృద చేసే బదులు వాటిని అవసరం ఉన్న వారికి సహాయం అందించినచో వారికి సహాయం అందించిన వారిమీ అవుతామని ఆదిశగా అందరూ ఆలోచించాలని అయన పిలుపు నిచ్చారు అయనతోపాటు తిరుమలగిరి శంకర్ ,యాచమనేని కిరణ్ రావు చింతకుంట సాయికుమార్ ,మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు



## నగరపాలక సంస్థ లో స్వచ్ఛ సర్వేక్షన్..

గోదావరిఖని, ఏప్రిల్ 7: (ప్రజా కలం ప్రతినిధి) స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు మెప్మా ఆర్ పి లతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించినందున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, మెప్మా టి ఎం సి మౌనిక, సి ఓ లు, ఆర్ పి లు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువు



రుద్రంగి, ఏప్రిల్ 07, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో పని జరిగే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండుటెండలకు పనులు చేయలేక తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో సేద తీర్చడానికి టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ వీటన్నింటిని ఏర్పాటు చేయడం లేదని, అసలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగు నీటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. తాగునీళ్లను కూడా ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నామని కూలీలు వాపోయారు. వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండడంతో ఎక్కడ వడదెబ్బ తగులుతుందోనని కూలీలను భయపడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు కనీస వసతులు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

## అజ్ఞాతం వీడి జన జీవన ప్రవంతిలో కలవండి

### - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ ఏప్రిల్ 7 ప్రజా కలం ప్రతినిధి మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు.గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని,లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్,కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బేటీ బచావో.. బేటీ పఢావో పై అవగాహన

హనుమకొండ ఏప్రిల్ 7 ప్రజా కలం ప్రతినిధిప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హనుమకొండ జిల్లా మహిళలు,పిల్లలు,దివ్యాంగులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా



న్యూ శాయంపేట లోని అంగన్వాడీ కేంద్రంలో డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి పలువురు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్టిక్ కోఆర్డినేటర్ కళ్యాణి మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వలన కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు,బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, వరకట్న బాధితులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 181,100,1098 టోల్‌ఫ్రీ,హెల్ప్‌లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచారని తెలిపారు.గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని అదే విధంగా బాలికలను బాలురతోపాటు సమానంగా పోషించాలని తల్లిదండ్రులు పిల్లల యొక్క ఆరోగ్యం మరియు చదువు పై శ్రద్ధ వహించి పిల్లలు క్రమశిక్షణతో ఎదిగే విధంగా చూసుకోవాలని వివరించారు.ప్రతి ఒక్కరూ బాల్యవివాహాన్ని అడ్డుకోవాలని ఒక బాల్య వివాహం చేయడం ద్వారా బాలిక తనకున్న హక్కులను కోల్పోతుందని వివరించారు.అంతేకాకుండా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ శక్తి,మహిళా సాధికారత, సఖి కేంద్రం బాలల పరిరక్షణ విభాగము,వివిధ రకాల సేవలను గురించి వాటి ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ కళ్యాణి,జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత,మానస,ఏఎన్ఎం లు, ఆశాకార్యకర్తలు ,అంగన్వాడీ,టీచర్లు, బాలింతలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

### ఎమ్మెల్యే విజయరమణ రావు - రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్:ఏప్రిల్ 07:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సోమవారం సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి నుండి భూపతిపూర్ వరకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు.జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదాలతో ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముప్పు తెచ్చే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం





చేశారు.నల్లధనం వెలికితీత,జన్ ధన్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న హామీలను బీజేపీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ నైజమని ఆయన దుయ్యబట్టారు.కోట్లాది ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఆ దిశగా కనీసం ఆలోచన కూడా చేయడం లేదని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు.

**రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు**

**-రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు.

ఈ కుట్రలను ప్రజ లకు తెలియజేసి వారిని చైతన్యవంతులు గా చేసేందుకే రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాదయాత్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు,రామీడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్,మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్,సామా రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,గాజవేన సదయ్య,కదర్ల శ్రీనివాస్,అరే సంతోష్, సింగల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి,శ్రీగిరి శ్రీనివాస్,నర్సింహా రెడ్డి,మండల సత్యనారాయణ రెడీ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సిఓయు పరీక్షల్లో ర్యాంక్ సాధించిన గురుకుల కళాశాల విద్యార్థిని లకు ప్రశంసలు

### - 8వ ర్యాంకు, వందలోపు ర్యాంక్ సాధించిన విద్యార్థినీలను అభినందించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, ఏప్రిల్ 07: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సిఓయు పరీక్షల్లో పాల్గొని 8వ ర్యాంక్ సాధించిన కవ్వంపల్లి శ్రీ సత్యను, 17వ ర్యాంక్ సాధించిన బి.శ్రావ్య శ్రీని, 30వ ర్యాంక్ సాధించిన పి.నక్షత్రను, 89వ ర్యాంక్ సాధించిన పి.హరిప్రియను సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందిస్తూ ప్రశంసల జల్లు కురిపించి, బహుమతులు అందజేశారు. రామగుండం గురుకుల కళాశాలలో చదివి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. వారి విద్యా బుద్ధులు నేర్పిన 8వ తరగతి క్లాస్ టీచర్ సమత, ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాధవి, ఎస్వీపీ తేజస్విని, జెవిపి రజిత, గురుకుల ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ వహించాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, దీటి బాలరాజు, కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపల్ మాధవి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పేరంట్స్ కమిటీ నాయకులు తదితరులున్నారు.

## పేదల కడుపు నింపడమే.. ప్రభుత్వ ధ్యేయం..

### - మురుమూర్, మొగల్ పహాడ్ గ్రామల్లో సన్న బియ్యం పంపిణి

### - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ఏప్రిల్ 07: ప్రజా కలం ప్రతినిధి)

నీరు పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు.అంతర్గాం మండలం లో సోమవారం మురుమూర్, మొగల్ పహాడ్ గ్రామంలో జరిగిన “సన్న బియ్యం” పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ పాలనలో ఇందిరాగాంధి కల పేదలకు కూడు,గూడు, గుడ్డ నినాదంతో సేవ చేసి పేదల కల్లలో సంతోషకరమైన వాతావరణం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఇక ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం అనేకమైన నిధులుతీసుకురావడం జరుగుతుందని,రాష్ట్రం లో పేదల ఆకలి నీ గుర్తించి ప్రతి ఒక్కరి కి కడుపు నింపాలనే ఆలోచన తో మన ప్రజా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం జరిగిందని అన్నారు. భారతదేశం లోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఇది ఒక చారిత్రాత్మక పథకం మన రాష్ట్రం లో ప్రారంభించారని అన్నారు. ప్రతి నెల ఒక్క ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుందన్నారు.రైతులకు 2 లక్షల



రుణమాఫీ సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ తో అందించామన్నారు. అలాగే మహిళల కీ ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ అలాగే గ్యాస్ సిలిండర్ 500 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఒక విప్లమా విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లకు సహకరించిన వారికి ధన్యవాదాలు..

### - గట్ల రమేష్, ఛైర్మెన్, కోదండ రామాలయం



గోదావరిఖని, ఏప్రిల్ 07: (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించి, ప్రజల మన్ననలు, ఆశీర్వాదాలు పొందినందుకు సంతోషం వ్యక్తపరచినట్లు కోదండ రామాలయం ఛైర్మెన్ గట్ల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం జరిగిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, ఈఈ రామన్, ఏఈ రాంజీ, శానిటేషన్ సూపర్ వైజర్, సిబ్బందికి, సింగరేణి ఆర్జీ.1 జిఎం లలిత్ కుమార్, సివిల్ అధికారి వరప్రసాద్, సూపర్ వైజర్ నవనీత్ రెడ్డి, ఖని ఏసీపీ మడత రమేష్, సిఐ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ సిఐ, ఎస్సై లకు కానిస్టేబుల్స్ తో పాటు ఆశా వర్కర్లకు, సామజిక, స్వచ్ఛంద కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఆలయ ఈఓ, పూజరులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులకు, ఆలయ ఈఓ, పూజారులకు తన నమస్సులు తెలియజేశారు. ఆయన తోపాటు, కమిటీని నమ్మి మాపై ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ సమావేశం ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

### - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

హనుమకొండ ఏప్రిల్ 7 ప్రజా కలం ప్రతినిధి

ఈ నెల 27న జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏప్రిల్ 27న నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు.ప్రజలు కూడా కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారని ప్రజలకు భయపడే ఈ ప్రభుత్వ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని ఈ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఆ సభను ఉద్దేశించే నేడు పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు.రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు.మీకు అండగా నేనుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రేగురి విజయపాల్ రెడ్డి,బండి సారంగపాణి,నిప్పాని సత్యనారాయణ,గురిజపల్లి ప్రకాష్ రావు,నేతాని శ్రీనివాస్ రెడ్డి,భీముడి నాగిరెడ్డి,చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, శనిగరం నవీన్,దామెర మొగిలి,గంధె వెంకటేశ్వర్లు,చందుపట్ల తిరుపతిరెడ్డి, అడప రాము,గొర్రె రాజు,జలాలుద్దీన్, నక్కచిరంజీవి,వేణుగోపాల్,పంచగిరి శ్రీనివాస్,దుంపేటి నాగరాజు,గంట కళావతి తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి....!!

### - నవాబుపేట్ ఎస్ ఐ కే అరుణ్ కుమార్



వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి)

నవాబుపేట మండల పరిధిలోని మైతాఫ్ ఖాన్ గూడ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన పత్రాలను ఎస్సై కె అరుణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ని తప్పక ధరించవలెనని అన్నారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వరాదని, అనుకోని ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మిమ్మల్ని నమ్ముకొని మీ కుటుంబాలు ఉన్నాయని, ఎక్కువగా ప్రమాదాలు మద్యం మత్తులో జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని, ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పకుండా ఉండాలన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించరాదని తెలిపారు.కార్లు నడిపే వ్యక్తులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని హెచ్చరించారు.అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అలాగే వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సి.పి.ఎం.నాయకుడు యర్రా శ్రీకాంత్ కి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు



ఖమ్మం ఏప్రిల్ 07(ప్రజా కలం న్యూస్)

సీనియర్ సి.పి. ఎమ్ నాయకుడు యర్రా శ్రీకాంత్ పార్థీవ దేహం మీద పూల మాలలను ఉంచి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి. కృష్ణారావు, ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య,సీనియర్ ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్, పెళ్ళూరి విజయ్ కుమార్, బాలిన భాస్కరరెడ్డి,మల్లెల లక్ష్మీపతి లు . ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంత్ మరణం బడుగు బలహీన వర్గాల ప్రజలకి తీరని లోటు అన్నార.,శ్రామిక వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు . ఖమ్మం జిల్లా ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని కొనియాడారు.

## నేడు జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన.

ఖమ్మం ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో మంగళవారం పర్యటిస్తారు. తొలుత ఉదయం 11 గంటలకు ఏన్కూరు మండలం



మేడేపల్లి వద్ద వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. పీఎంజీఎస్ వై నిధులు రూ. 4.63 కోట్లతో ఏన్కూరు నుంచి నాచారం వయా రేపల్లె వాడకు చేపట్టే బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారు. ఆ తర్వాత.. వివిధ ప్రాంతాల్లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. అనంతరం సాయంత్రం నాలుగు 4 గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుంటారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

## శ్రీరంగం యాదగిరి మృతికి సంతాపం తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



పాలేరు ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్) పాలేరు సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ నందు సోమవారం తెల్లవారుజామున సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరంగం.యాదగిరి (66) గుండెపోటు తో మృతి చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు.దయాకర్ రెడ్డి,మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి ఘణనివాలులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్ధించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారితో పాటు ఖమ్మం జిల్లా నాయకులు కోసూరి.శ్రీనివాస్,అంబటి.సుబ్బారావు,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం.వెంకట్ రెడ్డి,ఎధులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర.అశోక్,యశోదమ్మ, సంగయ్య,కళ్లెం.శేష్ రెడ్డి,సాయి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

పాలేరు ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్)

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామంలో మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ప్రారంభించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని సీతారా మాలయం రోడ్డు బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన నిధులతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక సీసీ రోడ్లు మంజూరు చేశారని, జీళ్ళచెరువులో ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు మరింత గ్రామాభివృద్ధి జరుగుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, పెంద్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెంద్ర కుమార్, పెంద్ర ఎర్రయ్య, పెంద్ర రవి, గ్రామస్థులు కత్తి గోపయ్య, వల్లెపు గోపయ్య, గోపి వీరయ్య, గండికోట వెంకట్రావ్, అంజి గ్రామస్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి**

**- ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష**

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్)

ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటల మార్పిడి విధానం అమలుపై

# రైతులు దృష్టి సారించాలి

**- రైతులలో నమ్మకం కలిగించేలా అధికార యంత్రాంగం, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి**

**- లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం ఏప్రిల్ 07(ప్రజాకలం న్యూస్)

రైతులకు ఎలాంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఇబ్బందులు కలుగకుండా పంటకు లాభాలు పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలోని లంకాసాగర్ చిన్న తరహా ప్రాజెక్ట్ ను రైతులు, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై కలెక్టర్, బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పర్యవేక్షించారు. రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వాస్తవ పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కట్టిన తర్వాత ఇంతవరకు సిల్ట్ తొలగించలేదని సిల్ట్ తొలగిస్తే వాటర్ స్టోరేజ్ పెరుగుతుందని రైతులు కలెక్టర్ కు వివరించారు. లంకాసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తనకు పంపాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి పద్ధతిని అలవార్చుకోవాలని లాభాలు వచ్చే పంటలపై దష్టి సారించాలన్నారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ వద్ద టూరిజం అభివృద్ధి కి సాధ్యాసాధ్యాలు అంచనా వేస్తామని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడి పై అవసరమైన సహాయ, సహకారాలు, జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. గతంలో సంవత్సరానికి ఎకరానికి వరిపై లాభం వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ ఏర్పాటు చేశామని తెలిపారు. వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు , త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కోతుల సమస్యలు ఉన్నాయని రైతులు తెలుపగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అడవిలో పండ్ల చెట్ల పెంపకం చేపట్టారని 3 ఏండ్లలో వాటిని అడవిలోకి వాపస్ పంపే ప్రక్రియ చెప్పడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఒ అన్నపూర్ణ, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్**

వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి) ఎస్సీఎస్టీ బాలికలను కులం పేరుతో దూషించి దాడి చేసిన వికారాబాద్ జిల్లా కొత్తగడి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలతను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరినారు. ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక, యంవి పౌండెషన్ సంస్థలు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేయగా స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్



ఫొన్ చెసి బాలికలపై దాడి సంఘటన వివరాలను తెలుసుకొని బాలికలపై దాడి చేసి, కులం పేరుతో అవమానించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సస్పెండ్ చెసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రోహిత్ లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి ని కలిసిన చేగొమ్మ గ్రామస్థులు

**- గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి**



పాలేరు ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని చేగొమ్మ గ్రామంలో చాలా వరకు అనేక వీధులలో సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎంపీ అభివృద్ధి నిధులను కేటాయించి సీసీ రోడ్లను, సైడ్ డ్రైనేజీలను మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని నేల కొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి ని వారి నివాసం లో గ్రామస్థులు కలిసి ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అభ్యర్థించారు. గ్రామస్థుల విన్నపం పై స్పందించి సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. నేను త్వరిత గతిన ఎంపీ రామసహాయం రఘు రామ్ రెడ్డి కి విషయాన్నీ తెలియ పరిచి సీసీ రోడ్లకు, సైడ్ డ్రైనీజీకి ఎస్టిమేషన్ వేయించి తగినన్ని నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులను పేరుపేరునా అడిగి వారియొక్క యోగక్షేమాలు, ఆర్థిక స్థితిగతుల వివరాలు తెలుసుకొన్నారు. తొలుత గ్రామస్థులు అంతా ఆయనకు శ్రీరామ నవమి శుభాకంక్షాలు తెలిపారు. ప్రతిగా మాజీ ఎంపీ గ్రామస్థులకు నవమి శుభాకాంక్షలు తెలిపి, అంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, వారికీ అన్ని రకాలుగా కలిసి రావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమం లో నెలకొండ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల రవణమ్మ, వెంకన్న, తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున, కాంగ్రెస్ నాయకులు కొండపర్తి కమలాకర్, నర్రా కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



ఖమ్మం ఏప్రిల్ 07( ప్రజా కలం న్యూస్ ) రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# హైదరాబాద్‌లో బీజేపీ వర్సెస్ ఎంఐఎం

## క్రాస్ ఓటింగ్ వైపూ ఆశలు



హైదరాబాద్ : హైదరాబాద్ స్థానిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పో లింగ్ అనివార్యమైంది. ఇప్పటి వరకు ఎం ఐ ఎం, కాంగ్రెస్ అవగాహనతో ఎమ్మెల్సీ సీటు ను ఎంఐఎం ఏకగ్రీవంగా ఎగురేసుకుపోతుందని భావించిన రాజకీయ వర్గాలు ఇప్పుడు బి జెపి కూడా పోటీలో నిలవడంతో గెలుపు ఎవరిదనేది ప్రధానంగా చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో స్థానిక సంస్థ కేటగిరీ ఎమ్మెల్సీలో బిజెపికిగానీ, బిఆర్ఎస్‌కు గానీ పూర్తిస్థాయి లో బలం లేదు. దీంతో వీరు పోటీలో నిలవరనేది ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్, ఎంఐఎంలు అవగాహనతో ఎమ్మెల్సీని మరోమారు ఎంఐఎంకు దక్కుతుందని భావిస్తూ వ స్తున్నారు.అయితే, నామినేషన్లకు చివరి రోజు న బిజెపి నామినేషన్ దాఖలు చేయడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. ప్రస్తుతం స్థా నిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థలు జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. కంటోన్మెంట్ బో ర్డుకు ఎన్నికలు జరగనందున సభ్యులెవ్వరూ లేరు. ఇక జిహెచ్ఎంసిలో హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే కార్పొరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిజె పి, బిఆర్ఎస్‌లకు ఎంఐఎం పార్టీకన్నా తక్కువగా ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లే రు. ఇక ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా రాజ్యసభ కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఒక్క ఎంపీ ఉ న్నా రు.దీంతో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదు. లోకల్ బాడీ కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సీటును గెలుచుకునేందుకు బీజెపి రంగంలోకి దిగినట్టు చర్చ మొదలైంది. ఈ ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, బీజెపిలు అంతర్గతంగా చర్చించుకున్నాకనే బీజెపి పోటీలోకి వచ్చినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ జిల్లాలో కార్పొరేటర్లు 20 మంది, 11 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 31మంది ఉన్నారు. బీజెపి నుంచి 20 మంది కార్పొరేటర్లు, 6 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 26 మంది బలం ఉంది. ఎంఐఎం పార్టీకి కార్పొరేటర్లు 41 మంది, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా 7 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 50 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫిషియో సభ్యులు 5 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓటింగ్ జరిగితే ఎంఐఎం గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, బీజెపి పోటీకి దిగడంతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మారాయి. మొత్తం ఓటర్లుగా 112 మంది ఉండగా ఇందులో కార్పొరేటర్లు 81 మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది ఉన్నారు. అభ్యర్థి గెలవాలంటే 57 ఓట్లు రావాల్సి ఉంది. ఇటు ఎంఐఎంకు 50 మంది ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 6 మంది ఉండటంతో ఈ రెండు పార్టీలు ఈపాటికే అవగాహనతో ఉన్నట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్, ఐఎంఎంలు కలిస్తే 56 ఓట్లు, బీజెపి బీఆర్ఎస్‌లు కలిస్తే 56 ఓట్లు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్, బీజెపిల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యే కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు ఉ న్న బీజెపి పోటీకి దిగలేదు. కానీ, ఇప్పుడు స్థానిక సంస్థల కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలంటే 57 ఓట్లు కావాల్సి ఉండగా.. 25 మంది ఓటర్లున్న బీజెపి పోటీలోకి దిగడం రాజకీయ వర్గాలను కాస్తంత ఆలోచనల్లోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో బీజెపి చర్చించిన అనంతరమే బీజెపి పోటీలోకి వచ్చినట్టు, ఈ రెండు పార్టీల ఓట్లను లెక్కించుకుని మరీ రంగంలోకి చేరినట్టు తెలుస్తుంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఓట్లు 56గానూ ఉన్నాయి. అయితే, ఆ రెండు, ఈరెండు పార్టీల బలాబలాలు మాత్రం సమంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీ ఓట్లు క్రాస్ జరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది.ప్రతిష్టాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలో ఇరు పార్టీలకు క్రాస్ ఓటింగ్ బెంగపట్టుకుంది. పార్టీ విప్ జారీచేసినా.. సభ్యులు ఎవరికి ఓటు వేస్తారనేది సందేహాన్ని రేకెత్తిస్తుంది.

**వరీ మిర్జా రియాజ్ ఉల్ అసన్**

మిర్జా రియాజ్ ఉల్ అసన్ 2019లోనే ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవి 2023తోనే ముగిసింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ ఇస్తున్నారు. ఆయన 2009లో నూర్ ఖాన్ బజార్, 2016లో డబీర్‌పురా కార్పొరేటర్‌గా విజయం సాధించారు.

ఎవరీ గౌతమ్‌రావు? ఆయన్ని రాజాసింగ్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

బీజేపీ తరఫున పోటీ చేస్తున్న గౌతమ్‌రావు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తున్నారు. ఆయన పనిచేశారు. అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడుతున్నారు. కిషన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికే పదవులు ఇస్తున్నారని మిగతా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాంగిరీ చేసేవాళ్లకే పదవులు కట్టబెడుతున్నారని ఆసంతృప్తి వ్యక్తంచేశారు.

**నెల రోజుల క్రితమే బీజేపీ తీన్ మార్**

నెల రోజుల క్రితం జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా రెండిం టిని కైవశం చేసుకున్న బీజేపీ మరో స్థానంలో మద్దతుదారుణ్ని గెలిపించుకుంది. ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. బిజెపి నేతలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఈ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించారు. ఉమ్మడి వరంగల్- నల్గొండ- ఖమ్మం టీచర్ నియోజకవర్గంలో బీజేపీ మద్దతు పలికిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి ఎంగిలి శ్రీపాల్ రెడ్డి కూడా గెలుపొందదారు.

# పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయను : అన్నామలై

చెన్నై : తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్ధులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు.ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి.

అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశా లున్నాయి.అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

# ఇంటర్ పేపర్ కరెక్షన్స్‌లో కీలక మార్పులు

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఇంటర్మీడియట్ బోర్డు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా జవాబుపత్రాల మూల్యాంకనంలో ఈసారి ముందస్తు పునఃపరిశీలన చేయాలని బోర్డు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత మార్కులు సరిగా రాలేదని, లెక్చరర్లు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో క్షుణ్ణంగా పునఃపరిశీలన చేయించనున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. దీంతో విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉంటుందని వారంటున్నారు. ఏప్రిల్ 10 నాటికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుంది. ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణలో ఇంటర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే బ్రిడ్జ్ కోర్సు, అన్ని సబ్జెక్టుల పరీక్షలు మార్చి 25తో పూర్తయ్యాయి. ఇప్పటికే ప్రధాన సబ్జెక్టులకు సంబంధించి జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పరీక్షల మొదట్లో ప్రశ్నపత్రాల్లో చిన్నచిన్న తప్పులు దొర్లినా... ఆ తర్వాత అన్ని సబ్జెక్టుల పరీక్షలు సజావుగా జరిగాయి. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది.రాష్ట్రంలో అగ్రికల్చర్, ఫార్మ, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ‘టీజీఎప్‌సెట్-2025’ పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పరీక్షల ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగా... అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేయాలని ఇంటర్ లక్ష్యంగా పనిచేస్తోంది.గతేడాది మార్చి 19 నాటికి ఇంటర్ పరీక్షలు పూర్తికాగా.. ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా దాదాపు అదే తేదీలో ఫలితాలు వెలువడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మూల్యాంకనం సాగుతోందిలా..

ఇంటర్ పత్రాల మూల్యాంకనం కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా మూల్యాంకనం ప్రక్రియ చేపట్టనున్నారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత.. ఫలితాలను విడుదల చేయనున్నా రు.తెలంగాణవ్యాప్తంగామొత్తం19 స్పాట్‌వ్యాల్యుయేషన్ కేంద్రాలనుఏర్పాటు చేశా రు.దాదాపు 14 వేలమందిసుమారు 60 లక్షల జవాబుపత్రాలనుదిద్దాల్సిఉంటుంది. సమాధాన పత్రాలను పలు స్థాయిల్లో పరిశీలిస్తారు. ఆ తర్వాతే మార్కులను ఖరారు చేస్తారు. రోజుకు ఒక్కో అధ్యాపకుడు 40 సమాధాన పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. వారిని అసిస్టెంట్ ఎగ్జామినర్ అంటారు. పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలను నిపుణులు మూల్యాంకన ప్రక్రియ కోసం పంపుతారు. వీటి ఆధారంగా అసిస్టెంట్ ఎగ్జామినర్ జవాబుపత్రాలను పరిశీలించి మార్కులు వేస్తారు. కొన్ని పరిమితుల మేరకు విచక్షణాధికారంతో



మార్కులు వేయవచ్చు. తర్వాత ఆ జవాబుపత్రం చీఫ్ ఎగ్జామినర్‌కు వెళ్తుంది. వారు మార్కులను, మూల్యాంకన తీరును పరిశీలిస్తారు.

తర్వాతి దశలో జవాబుపత్రం సబ్జెక్టు నిపుణుల వద్దకు వెళ్తుంది. ఎక్కడైనా పొరపాటు ఉంటే నిపుణులు సరిచేస్తారు. ప్రతీ ప్రక్రియ, ప్రతీ మార్పును చీఫ్ ఎగ్జామినర్ రికార్డు చేస్తారు. ఇన్ని దశలు దాటిన తర్వాత మార్కులు బోర్డుకు వెళతాయి. మూల్యాంకన సమయంలో ఇచ్చిన కోడ్‌ను ఇంటర్ బోర్డ్‌లో డీకోడ్ చేస్తారు. ఆ విద్యార్థి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

సాఫ్ట్‌వేర్‌పై ట్రయల్ రన్ చేస్తారు. కొందరు విద్యార్థుల మార్కులను నమోదు చేసి.. సాంకేతిక లోపాలేమైనా ఉన్నాయా.. అని మానవ వనరుల ద్వారా పరిశీలిస్తారు. ఇలా మొత్తం 4 రౌండ్లు ట్రయల్ జరుపుతారు. ఎలాంటి సమస్య లేకపోతే.. తుది దశ ఫలితాలను నమోదు చేస్తారు.

జవాబుపత్రాల మూల్యాంకనం ఇవాళ ప్రారంభమై నెల రోజుల పాటు కొనసాగుతుంది. మే మొదటి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. మూల్యాంకనం ప్రక్రియను ఈసారి ఆధునిక పద్ధతుల్లో చేపట్టబోతున్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయానికి ప్రతీ కేంద్రాన్ని అనుసంధానం చేస్తున్నారు.

ఈసారి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. మూల్యాంకనం చేసే అధ్యాపకులు ఏ సమయంలో వస్తున్నారు.. ఎప్పుడు కేంద్రం నుంచి వెళ్తున్నారనే వివరాలను రికార్డు చేస్తారు.

ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేని అధ్యాపకులనే మూల్యాంకనం కోసం ఎంపిక చేయాలని.. జిల్లా అధికారులకు తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఆదేశాలిచ్చింది. ఫస్ట్, సెకెండ్ ఇయర్ కలిపి మొత్తం 9లక్షల 96వేల 971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వీరందరి అన్ని సబ్జెక్టులు కలిపి సుమారు 60 లక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సిఉంది.

స్పాట్ వ్యాల్యుయేషన్ జరిగే 19 కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో ఈసారి మూల్యాంకనం ఉండబోతోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్

## రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం

తిరుపతి : కిడ్నాప్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం చేసుకున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీలత కేసు వివరాలు వెల్లడించారు. మార్చి 28,29, కాసరం రాజేష్ కుటుంబం కిడ్నాప్ అయింది. కాసరం రాజేష్ తల్లికి 1.5 కోట్ల ధనం వస్తుందని తెలుసుకున్న తోటి స్నేహితుడు భార్గవ్,అరుణ్ కుమార్ తో కలసి పక్కా ప్లాన్ వేసారు. అనుమానం రాకుండా ఇవ్వవలసిన 24 లక్షల రూపాయలు ఇస్తానని నమ్మబలికి కుటుంబాన్ని పిలిపించి కిడ్నాప్ చేసారు. అయితే, బాధితుడు రాజేష్ కిడ్నాప్ వ్యవహారాన్ని పసిగట్టి, కిడ్నాపర్ల నుండి తిరగబడి అయితే పల్లె వద్ద తప్పించుకొని 100 కు కాల్ చేసాడు. అప్రమత్తమైన కిడ్నాపర్లు చిత్తూరు వద్ద రాజేష్ తల్లిని వదిలిపెట్టి, కుటుంబాన్ని మరొక చోట వదిలేసి పారిపోయారు. బాధితుడు రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కిడ్నాపర్లను రేణిగుంట-కడప మార్గంలోని కుక్కల దొడ్డివద్ద అరెస్టు చేశారు. నిందితులు జీవకోనక చెందిన సంగీతం భార్గవ్, తిమ్మినాయుడుపాలెం పంచాయతీ కి చెందిన వట్టి కుంట అరున్ కుమార్, .శ్రీకాళహస్తి మండలం, జోగరాజుపల్లి గ్రామంకు చెందిన దామతోటి సాయి కుమార్, రేణిగుంట మండలం , తిమ్మయ్య గుంట గ్రామం కు చెందిన బలిపాకు మణికంఠ, . ఏర్పేడు మండలం, ఇసుకతగేలి హరిజనవాడ కు చెందిన చీరాల ప్రకాష్, పెళ్లకూరు మండలం,చిల్లకూరు హరిజనవాడ కు చెందిన సిరియల గణేష్. కిడ్నాపర్ల వద్ద మత్తును కలిగించే ఇంజక్షన్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ కిడ్నాప్ వ్యవహారంలో మత్తు ఇంజక్షన్లు వినియోగించలేదు. అరుణ్ కుమార్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో మర్డర్ కేసు, వారణాసి ఎటిఎం కేసు, రామకుప్పం,సంబేపల్లి లో కిడ్నాప్ కేసులు వున్నాయి. భార్గవ్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లోమర్డర్ కేసు, రామకుప్పం కిడ్నాప్ కేసు వుంది. సాయికుమార్ పై దొంగతనం కొట్లాట కేసులు ఉన్నాయి. అరెస్టు చేసిన వారిని రిమాండ్ పంపుతున్నాం. కస్టడీకి తీసుకొని మరింత లోతుగా విచారణ చేస్తామని ఆమె వెల్లడించారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ

# మార్గదర్శకంగా నిలవాలి

**- ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల : సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి చౌరాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత, వివిధ శాఖ అధికారులు, పురప్రముఖులు,దళిత సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5 న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు.ఆనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మాజీ మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘు చందర్,మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, వివిధ శాఖ అధికారులు , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్,ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉ ద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణ జగ్జీవన్ రామ్::**

స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కొనియాడారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ం జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్ రామ్ గ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమర యోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డిఎస్పి సురేష్ ,డీసీఆర్బీ,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి**

తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నిర్వహించారు. సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9 మంది నిరుపేదలకు గొడుగులు,పాదరక్షలు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగ్జీవన్ రామ్ ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎండి.ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్,పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీ మంజరి,గంగం జలజ,సింగం పద్మ, జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడుదల రజనిపై కేసు

## ఐపీసీ సెక్షన్ 386ని చేర్పు

అమరావతి : విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు.పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు.కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది.2020 సెప్టెంబర్ 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు.స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యేని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు.ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి - ఆర్‌వీ ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు.

అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకీ సమర్పించలేదు.అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికా రులను ఏసీబీ విచారించగా జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

# అనిల్ యాదవ్ గాయబ్



నెల్లూరు : నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడైపోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరఫున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరఫున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.ప్రస్తుతం అనిల్‌కుమార్ యాదవ్ తన బిజినెస్‌లను చూసుకుంటున్నారట. అప్పుడప్పుడు నెల్లూరు సిటీకి వస్తున్న అనిల్.. అత్యంత సన్నిహితులనే కలుస్తున్నారట. తన రాజకీయ విరామమం టెంపరరీ మాత్రమేనని సన్నిహితులకు చెప్పి వెళ్తున్నారట అనిల్. అప్పుడు చంద్రశేఖర్ రెడ్డి చేపట్టే కార్యక్రమాల్లోనే మెరుస్తున్నారు. మొత్తానికి రాజకీయాలకు దూరంగా ఉంటున్న అనిల్ భవిష్యత్‌లో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది

# 19న అవిశ్వాస తీర్మానం

విశాఖపట్టణం : విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసియో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి.ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జగన్‌ను చుట్టేస్తున్న కేసులు



విజయవాడ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు...** వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

# బెయిల్ ప్రదక్షిణలు

విజయవాడ : ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# అలేఖ్య పికిల్స్ పై మీమ్స్..

రాజమండ్రి : మాట తూటా లాంటిది. ప్రతి మాట ఆలోచించి మాట్లాడాలి. కొన్ని మాటలు జీవితం మీద కోలుకోలేని దెబ్బ తీస్తాయి. ప్రస్తుతం అలేఖ్య చిట్టీ పికెల్స్ వ్యవహారం ఇలాగే ఉంది. ధర ఎక్కువ అన్న పాపానికి నోటికి వచ్చినట్లుగా మాట్లాడ్డం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. మగాళ్లను పర్సనల్ గా టార్గెట్ చేయడం, ఆడాళ్లను పాచి పని చేసుకోవాలంటూ కించపరచడంపై మండిపడుతున్నారు. ఇంత కాలం ఆమె తన వ్యాపారాన్ని ఏ నెటిజన్స్ మీద ఆధారపడి నిర్వహించిందో, ఇప్పుడు అదే కస్టమర్స్ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. అసలు ఏం జరిగిందో అలేఖ్య అక్క సుమ, చెల్లి రమ్య వివరణ ఇచ్చినప్పటికీ నెటిజన్లు లైట్ తీసుకుంటున్నారు. వాళ్లు చెప్పే మాటల్లో పసలేదని కొట్టి పారేస్తున్నారు.ఇక అలేఖ్య తన పచ్చళ్ల వ్యాపారాన్ని విస్తరించుకునేందుక చీప్ ట్రిక్స్ ప్లే చేసిందనే విమర్శలు ఉన్నాయి. అదేదో మహేష్ బాబు సినిమాలో తమన్నా ఫ్యామిలీ అమ్మే స్వీట్స్ తింటే లోకంలో లేని లాభాలు కలిగినట్లు.. అలేఖ్య పికెల్స్ తిన్న వారికి ఏకంగా ప్రెగ్నెన్సీలు రావడం, పెళ్లిళ్లు కుదరడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తన బిజినెస్ ను పెంచుకునేందుకు కొంత మందికి డబ్బులు ఇచ్చి ఫేక్ కామెంట్స్ పెట్టించుకుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా రెండు కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. “మీ రొయ్యల పచ్చడి తిన నా భార్యకు గర్భం వచ్చింది. స్వచ్ఛమైన నాన్ వెజ్ ఊరగాయలు అందిస్తున్న అలేఖ్య పికెల్ వారికి ధన్యవాదాలు” అని ఓ వ్యక్తి కామెంట్ చేశాడు. దీనికి అలేఖ్య సిస్టర్ రమ్య “రియల్లీ?? కంగ్రాట్స్, సో హ్యాపీ ఫర్ యు” అంటూ రిప్లై ఇచ్చింది. అటు మరో కస్టమర్ “మీ పికెల్ తిన్న వెంటనే మా చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యింది మేడం. అందరూ అలేఖ్య చికెన్ పికెల్స్ కొనండి” అని కామెంట్ పెట్టింది. ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అయ్యాయి.ఇక ఈ కామెంట్స్ ను చూసి నెటిజన్లు, మీమర్స్ ఓ రేంజ్ లో కామెంట్స్ పెట్టారు. వారి కామెంట్స్ ను షేర్ చేస్తూ.. కొంత మంది ఫన్నీగా కామెంట్స్ పెడుతుంటే, మరికొంత మంది వెకిలిగా కామెంట్స్ చేస్తున్నారు. “రొయ్య పచ్చడి తింటే ప్రెగ్నెన్సీ వచ్చిందా? అంటే రొయ్య కడుపు చేసిందా?” అంటూ ప్రశ్నిస్తున్నారు. “రొయ్య పచ్చడి తిని గర్భం వచ్చిందంటే.. తొమ్మిది నెలల తర్వాత రొయ్య పుడుతుందేమో?” అని మరికొంత మంది ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. “మీద దగ్గర మ్యాటర్ లేకపోయినా, మీ భార్య ప్రెగ్నెంట్ కావాలంటే.. అలేఖ్య చిట్టి పికెల్స్ నుంచి రొయ్యల పచ్చడి ఆర్డర్ పెడితే సరిపోతుంది” అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. అటు అలేఖ్య చిట్టి పికెల్స్ చికెన్ పచ్చడి తిన్న వెంటనే తన చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యిందన్న కామెంట్ పైనా నెటిజన్లు జోరుగా ట్రోల్స్ చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే... మనం పడే కష్టం.. చిన్న తప్పుతో తుడిచిపెట్టుకుపోతుంది. ప్రస్తుతం అలేఖ్య పికిల్స్ పరిస్థితి అలాగే ఉంది. ఆమె తన నాన్ వెజ్ పచ్చళ్ల వ్యాపారాన్ని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎంతో కష్టపడింది. సోషల్ మీడియా ద్వారా తన వ్యాపారాన్ని సక్సెస్‌ఫుల్‌గా సాగిస్తోంది. అయితే, సోషల్ మీడియా మనల్ని ఎంత పైకి ఎత్తుతుందో.. అంతే త్వరగా మనల్ని కింద పడేస్తుంది. పొగిడిన వాళ్లే తిట్టే పరిస్థితి వస్తుంది. మొన్నటి వరకు అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచిన అలేఖ్య.. తన ఆగ్రహాన్ని.. నోటిని అదుపులో పెట్టుకోలేకపోవడం వల్ల భారీ మూల్యమే చెల్లిస్తోంది. చివరికి తన వ్యాపారాన్ని మూసేయాల్సిన పరిస్థితికి వచ్చింది.కస్టమర్‌పై ఆమె బూతులతో నోరుపాడేసుకోవడం వల్ల.. సోషల్ మీడియాలో విపరీతమైన నెగిటివిటీని ఎదుర్కొంటోంది. ఇప్పటికే అలేఖ్య అక్క సుమి (సుమ) ఆ బూతులు తిట్టింది తాను కాదని క్లారిటీ ఇచ్చింది. తాజాగా అలేఖ్య చెల్లి రమ్య కూడా క్లారిటీ ఇచ్చింది. ఆ బూతులు తిట్టింది తన అక్క అలేఖ్య అని చెబుతూ వీడియో రిలీజ్ చేసింది. ఇంతకీ ఆమె ఈ వీడియోలో ఏం చెప్పిందంటే..?అసలు ఏం జరిగిందో తెలియకుండా చాలా మంది సోషల్ మీడియాలో తమను తిడుతున్నారని రమ్య ఆవేదన వ్యక్తం చేసింది.“అలేఖ్య చిట్టీ పికెల్స్ ఆడియో బయటకు వచ్చింది. చాలా కాంట్రవర్సీ అవుతోంది. న్యూస్ ఛానెల్స్ లో, మీమర్స్ బాగా వైరల్ చేస్తున్నారు. అసలు ఏం జరిగింది? అనేది నేను చెప్పాలి అనుకుంటున్నాను. ఒక ఆడపిల్ల అంత దారుణంగా బూతులు ఎలా తిడుతుంది? అని చాలా మంది అంటున్నారు. దానికి కారణం ఏంటని ఎవరూ ఆలోచించడం లేదు. వన్ సైడ్ గా ఆలోచించి జడ్జ్ చేస్తున్నారు. మాకు రోజు వందల కొద్దీ మెసేజ్ లు చాలా బ్యాడ్ గా వస్తున్నాయి. చాలా మంది పచ్చి బూతులు తిడతారు. వాటిని డిలీట్ చేస్తాం. కొంత మందిని బ్లాక్ చేస్తాం. కానీ, ఆడియో విషయంలో పొరపాటు జరిగింది. మా అక్కను తిట్టిన వ్యక్తికి పెట్టాల్సిన మెసేజ్ పొరపాటు వేరే అబ్బాయికి పెట్టింది. దాన్ని వెంటనే డిలీట్ చేసింది. కానీ, అతడు దాన్ని తనకే పంపించారు అని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ విషయం ముందే చెప్దాం అనుకున్నాం. కానీ, మా వాట్సాప్ కు 35 వేల మందికి పైగా రిపోర్ట్స కొట్టారు. వాట్సాప్ ఓపెన్ కాలేదు. అందుకే స్పందించలేకపోయాం. మేం బ్యాడ్ మెసేజ్ చేసిన వ్యక్తికి సారీ చెప్పాం. అతడికి, అతడి కుటుంబ సభ్యులకు కూడా క్షమించమని అడిగాం. పొరపాటుగా మెసేజ్ పెట్టడం వల్లే ఈ వివాదం చెలరేగింది” అని చెప్పుకొచ్చింది.ఇక సోషల్ మీడియా ద్వారా ఎంతో నెగెటివిటీ ఎదుర్కొన్నట్లు రమ్య చెప్పుకొచ్చింది. “చాలా మంది పర్సనల్ గా బూతులతో అటాక్ చేశారు. వారి మీద కేసులు పెట్టాలి అనుకున్నాం. కానీ, యువకుల జీవితాలను ఇబ్బందుల్లో పెట్టకూడదని కేసులు పెట్టలేదు. మమ్మల్ని మరీ దారుణంగా తిట్టే వాళ్లను చాలా మందిని బ్లాక్ చేశాం. మరీ కోపం కలిగిస్తే ఎవరైనా తిడతారు. మా అక్క కూడా అలాగే తిట్టింది. మేం ముగ్గురం అమ్మాయిలం. మాకు చెప్పుకోవడానికి ఎవరూ లేరు. మా నాన్న చనిపోయినప్పుడు కూడా కొంత మంది బూతులు తిట్టారు. మా అమ్మానాన్నలను తిడితే తట్టుకోలేకపోయాం. ఎవరైతే మా అక్కను టార్గెట్ చేసి తిట్టారో, వారిని మాత్రమే తను తిట్టింది.

# స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## - సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

విశాఖపట్టణం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి. ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు



## నూతన ఎంఈఓను సన్మానించిన మాజీ ఎంపీపీ

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల నూతన ఎంఈఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాజులు ను సోమవారం స్థానిక మాజీ ఎంపీపీ, బీజేపీ సీనియర్ నాయకులు నక్క గంగాధర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉన్నత విద్య నిరుపేద విద్యార్థులకు అందేలా కృషి చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

### మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టెయ్యకు మాతృ వియోగం

గజ్వేల్:07 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి అనారోగ్యంతో



స్వర్గస్తులయ్యారు సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు తాజా మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, ఆదిమూలం నారాయణ,లయన్స్ క్లబ్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు

## డ్రగ్స్‌తో అడ్డంగా దొరికిన పోలీస్ క్వీన్

ఛండీఘడ్ : పంజాబ్‌కు చెందిన లేడీ కానిస్టేబుల్ అమన్‌దీప్ కౌర్ హెరాయిన్‌తో పట్టుబడి చర్చగా మారారు.భటిండా జిల్లా పోలీసులు, యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ బృందం గత బుధవారం సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో అమన్ దీప్ కౌర్‌ను అరెస్ట్ చేశారు.రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేయడం ద్వారా ఈ మహిళా కానిస్టేబుల్ పంజాబ్‌లో ఫేమస్.సుమారు 17 గ్రాముల హెరాయిన్‌తో అమన్‌దీప్ కౌర్ పట్టుబడినట్టుగా పంజాబ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ప్రధాన కార్యాలయం) సుఖ్‌చైన్ సింగ్ గిల్ రిపోర్టర్లకు చెప్పారు.ఈ విషయంపై భటిండా నగర డిఎస్పీ హర్బాన్స్ సింగ్ దలివాల్‌ను సంప్రదించగా, మహిళా కానిస్టేబుల్ తన ఎస్‌యూ వెహికల్‌లో డ్రగ్స్ తరలిస్తుండగా భటిండాలో అరెస్ట్ చేసినట్టు చెప్పారు.ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఆమెపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్‌లోని భటిండా జిల్లా ఫతే సింగ్ వాలా గ్రామానికి చెందినవారు. మన్సా జిల్లాలో ఆమె కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారని ఐజీ సుఖ్‌చైన్ సింగ్ చెప్పారు.”కొన్ని రోజుల కిందటే ఆమె మన్సా నుంచి భటిండాకు తాత్కాలికంగా బదిలీ అయ్యారు” అని ఐజీ తెలిపారు.డ్రగ్స్‌తో పట్టుబడటంతో ఆర్టికల్ 311 కింద అమన్‌దీప్ కౌర్‌ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ డీజీపీ గౌరవ్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్ పోలీసు వర్గాలలో ‘ఇన్‌స్టా క్వీన్’గా పేరుగడించారు. పంజాబ్ పోలీసు యూనిఫామ్‌లో అనేక రీల్స్ చేసి, ప్రజలలో గుర్తింపు తెచ్చుకున్నారు.దీంతోపాటు ఆమె దాదాపు ప్రతిరోజూ రంగురంగుల దుస్తులు ధరించి రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేసి అప్‌లోడ్ చేస్తుండేవారు.అమన్‌దీప్ కౌర్ అరెస్ట్ అయిన తరువాత ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య ఒక్కరోజులోనే 15వేలకు పెరిగింది.అమన్‌దీప్ కౌర్‌కు పెళ్ళయిందని, కొంతకాలంగా ఆమె భర్తకు దూరంగా ఉంటున్నారని పోలీసులు చెప్పారు.

## బనకచర్లపై సుప్రీంకు టీ సర్కార్

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై తెలంగాణ సర్కారు గరం గరం అవుతోంది. ఆ రాష్ట్రంలో నిర్మించనున్న ప్రాజెక్టులపై న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది. దీనిపై స్టాండింగ్ కమిటీ, ఏజీతో నీటిపారుదల శాఖ మంత్రి చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో ఈ కీలక నిర్ణయం వెల్లడించే ఛాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కృష్ణా నదిపై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి నీటి కొరత లేని ఆంధ్రప్రదేశ్ చూడాలని సీఎం చంద్రబాబు కలలుకంటున్నారు. ఈ ఆలోచనలపై తెలం గాణ సర్కారు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. నిబంధనలు పాటించ కుండా ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఇష్టం వచ్చినట్టు ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఫుల్ ఫైర్ అవుతోంది. దీన్ని నిలువరించేందుకు ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సిద్ధమవుతోంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్,బనకచర్ల ప్రాజెక్టు రూల్స్‌ను అతిక్రమించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు అధికారులు, ఏజీ, స్టాండింగ్ కమిటీతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంప్రదింపులు జరుపుతు న్నారు. తెలంగాణ నీటిని అక్రమంగా వాడుకోవడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకురానున్నారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసేలా బనకచర్ల ప్రాజెక్టు ఏపీ రూపొందిస్తోందని ఉత్తమ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని బొల్లపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ సీమకు తరలిస్తారని వెల్లడించారు. కేంద్ర జల వనరుల సంఘం, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, ఎపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఇది 1980లో జీడబ్ల్యూడీటీ ట్రైబ్యునల్ ఉత్తర్వులు, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టాలను అతిక్రమించినట్టేనని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఇప్పటికే తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం స్పందించిందని ఉత్తమ్ వెల్లడించారు. పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ నిపుణుల కమిటీ ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు. తమ పోరాట ఫలితంగానే ఆ ప్రాజెక్టును ముందున్న స్థితికి తీసుకురావాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. ఆ ప్రాజెక్టు విషయంలో ఇంత జరిగినా ఆంధ్రప్రదేశ్ వెనక్కి తగ్గడం లేదని అందుకే కోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల భద్రచలం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఉత్తమ్.

## ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ రైతు మీటింగ్ కు వస్తున్న వాహనం బోల్తా

రంగారెడ్డి : చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రకృతి సేంద్రీయ రైతు సమ్మేళన కార్యక్రమాన్ని బయలు దేరిన తాండూరు ప్రాంతానికి చెందిన రైతులు ఎల్వెర్తి గ్రామ సమీపం కి రాగానే వాళ్ళు వస్తున్న క్వాలిస్ వాహనం బోల్తా పడడంతో అందరికి తీవ్ర గాయాలయ్యాయి

### మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన “విపంచి”

# జీవన సాఫల్య, ఉగాది పురస్కారాలు



ఎల్బీ. నగర్, ఏప్రిల్ 7(ప్రజా కలం):

భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలు –2025, 2022, 23, 24, జీవన సాఫల్య పురస్కారాలను రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో నిర్వహించారు.

విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్, ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు లను ప్రధానం చేశారు. వివిధ రంగాలలో పని చేసి గుర్తింపు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆరోగ్యం, విద్య, సాహిత్యం, కళలు వివిధ రంగాలలో బయటి ప్రపంచానికి తెలియని ఎందరినో “విపంచి ఫౌండేషన్” గుర్తించి అవార్డులు ఇవ్వటం ఎంతో గర్వకారణం అని అన్నారు. నేటి సమాజంలో డబ్బులు ఇచ్చి అవార్డులు కొనుక్కునే వారు ఉన్నారని, ఈ అవార్డుల ఎంపికలో వీరి నైపుణ్యాన్ని చూస్తేనే తెలిసిపోతుందని గుర్తు చేశారు. అవార్డు గ్రహీతలు వారి మనోగతలను తెలియజేశారు. ఎక్కడో మారుమూల పల్లెల్లో ఉన్న మా సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేసిన విపంచి ఫౌండేషన్ నిర్వాహకులు అడుగుల శ్రీనివాస్, వారి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు : ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణరావు, హైదరాబాద్ (2022), కూర రఘువీర్, హైదరాబాద్ (2023), గాదె వినోద్ రెడ్డి, నల్గొండ జిల్లా (2024)ఉగాది పురస్కార గ్రహీతలు (2022): పోలోజు రాజు గాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా, సామల పణికుమార్, సాహిత్యం నల్లగొండ జిల్లా, ఎండి ఫర్హాత్ సామాజికం (ప్రజారోగ్య కోవిడ్ 19 వారియర్) యాదాద్రి భువనగిరి జిల్లా, గడ్డం సత్యనారాయణ సామాజికం (గ్రామీణ గ్రంథాలయ సేవ) సూర్యాపేట జిల్లా, శ్రీపాద శ్రీనివాస్ సాహిత్యం రంగారెడ్డి జిల్లా (2023): రామోజీ పాండు రంగా చారి జానపద గాయకులు రంగారెడ్డి జిల్లా, డాక్టర్ నర్ర ప్రవీణ్ రెడ్డి సాహిత్యం నల్లగొండ జిల్లా, చిట్టిపోలు వెంకటేశం యక్షగానం, యాదాద్రి భువనగిరి జిల్లా, మంద అనిల్ సామాజికం, గ్రంథాలయ స్థాపన, పెద్దపల్లి జిల్లా, అంతటి సదానందం సాహిత్యం నల్లగొండ జిల్లా, (2024): డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సామాజికం, (ప్రజా ఆరోగ్యం) నల్గొండ జిల్లా, సర్దార్ బహదూర్ సింగ్ సాహిత్యం నల్గొండ జిల్లా, కొండపి వెంకట గణేష్ బాబు సామాజికం, విశాఖపట్నం జిల్లా, గంట రామ్మోహన్ రెడ్డి సామాజికం ( గ్రామీణ గ్రంథాలయ స్థాపన) కడప జిల్లా, శ్రీయాన్ శ్రీరంగం బాలల కార్టూనిస్ట్ హైదరాబాద్ జిల్లాల వారిని ప్రశంసా పత్రం, మెమొంటో, శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాసు మాట్లాడుతూ అవార్డుల కార్యక్రమానికి మేము పిలువగానే విచ్చేసిన ముఖ్య అతిథులు, అవార్డు గ్రహీతలు, భాషా సంస్కృతిక సంస్థకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు దరువు అంజన్న, సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి, వివిధ రంగాల అవార్డు గ్రహీతలు, నిర్వాహకులు విపంచి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో జోరుగా నకిలీ మద్యం



నల్లగొండ : నాన్‌డ్యూటీ పెయిడ్(ఎన్‌డిపి) మద్యం విక్రయాలకు అడ్డా బ్రాండెడ్ బాటిల్స్ మూతలు తీయడం.. తక్కువ ధర లిక్కర్ కలవడం.. మళ్ళీ యథావిధిగా బా టిల్స్ తయారు చేయడం.. ఇదంతా కొందరు ని పుణులు చేసే పని. ఈ తతంగాన్ని గతంలో పోలీసులు ఛేదించారు. కట్టడిచేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏకంగా స్పిరిట్, అందులో క లిపే లిక్విడ్స్‌తోనే బ్రాండెడ్ మద్యం తయారీ చే స్తున్నారు. ఇందులో నైపుణ్యత సాధించిన కొం దరు కేటుగాళ్ళు స్పిరిట్‌ను ఖరీదైన లిక్కర్‌లో నింపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని మారుమూల వైన్స్‌షాపు లు, బెల్ట్‌షాపులను టార్గెట్‌గా చేసుకొని నకిలీ మ ద్యం దందా సాగిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా ఈ దందా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. వ్యవసాయ క్షేత్రాలు, తోటలను అడ్డాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా నకిలీమ ద్యం తయారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తయారీకి పెట్టుబడి పెట్టడం.. తయారుచేసిన బాటిల్స్ పెద్దమొత్తంలో తరలిస్తూ విజయవాడకు చెందిన ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.నల్లగొండ జిల్లాలోని కనగల్, నాంపల్లి మండలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు విజయవాడ కు చెందిన సూత్రధారితో చేతులు కలిపి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి మెరుపుదాడులు చేయడంతో నకిలీ మద్యం దందా వ్యవహారం బట్టబయలైంది. కనగల్ మండలం, యడవల్లికి చెందిన ఓ పార్టీ నేత భార్గవ్ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ఆయన నుంచి సమాచారం సేకరించి నాంపల్లి మండలం, గానుగపల్లిలో పండ్ల వ్యాపారి రమేష్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో దాడులు చేసి 1500 లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో దాచిన స్పిరిట్‌ను పట్టుకున్నారు. ఈ వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకొని అసలు సూత్రధారులు, పాత్రధారులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీగంతా లాగి అసలు డొంకను కదిలించేందుకు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. స్పిరిట్‌తో బ్రాండెడ్ మద్యం తయారీ చేస్తున్నట్లు కేటుగాళ్ళు ఒప్పుకోవడం.. వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకే విక్రయాలు చేసినట్లు చెప్పడంతో ఖరీదైన మందు తాగిన మందుబాబులు తాము తాగింది స్పిరిటా? అంటూ భయపడిపోతున్నారు.వ్యవసాయ క్షేత్రాలు, బత్తాయితోటలను సేఫ్‌జోన్‌లుగా ఎంచుకున్న కేటుగాళ్ళు స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారీ చేస్తున్నారు. జిల్లాలోని పలుప్రాంతాల్లో ఈ దందా సాగుతున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్ మండలంలో.. మునుగోడు నియోజకవర్గం లోని నాంపల్లి, మర్రిగూడ, చండూరు తదితర ప్రాంతాల్లో దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

లోతైన గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో స్పిరిట్‌ను ఉంచి అవసరమైనప్పుడు బయటకు తీస్తూ లిక్కర్ తయారుచేయడం.. అక్కడి నుండి గుట్టుచప్పుడు కాకుండా వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకు సప్లయి చేస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఎన్‌డిపి మద్యం.. నకిలీమద్యం.. సీసాల మూతలు పీకి నీళ్ళు కలిపి మందు తయారు చేయడం.. నాటుసారా తయారీ.. వంటి ఘటనలు జరుగకుండా ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా పెట్టాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కట్టడిచేసే పనిలో నిమగ్నం కావాలి. కానీ తాజా పరిస్థితులు చూస్తుంటే నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ మద్యం తయారీని గుట్టురట్టు చేసే వరకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. తయారీ దారులు.. విక్రయదారులపై తూతూ మంత్రంగా దాడులు చేసి ‘మమ’ అనిపిస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో స్పిరిట్, లిక్విడ్స్‌తో పెద్ద మొత్తంలో బ్రాండెడ్ బాటిల్స్ తయారు చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మొద్దు నిద్రపోతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి నకిలీ మద్యం తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం

హైదరాబాద్ : తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కేవైసీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి మార్చి 31 తేదీ వరకే ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరో నెల పొడిగింపు ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఊరట కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకత నిర్ధారించడంతో పాటు అనర్హులకు కార్డుల ఏరువేతపై కేంద్రం ఫోకస్ చేస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రేషన్ కార్డుదారులకు పలు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉచిత బియ్యం అందిస్తున్నాయని తెలిసిందే. మార్చి 31లోగా ఈకేవైసీ పూర్తి చేయని వారికి రేషన్ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సర్వర్ల ప్రాబ్లమ్ ఉండటం, లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమం దూరం కావొద్దని భావించి కేంద్రం ఏప్రిల్ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు గతంలో పలుమార్లు గడువు పొడిగించింది. ఇటీవల ఏప్రిల్ 30 తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. ఈకేవైసీ ప్రక్రియ కోసం డెడ్ లైన్ పొడిగించడం ఇది నాలుగోసారి అని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి ఇక భవిష్యత్తులోకి గడువు పొడిగింపు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. పారదర్శకత కోసం, అక్రమాలు అరికట్టేందుకు చేసే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం లబ్ధిదారుల నిర్లక్ష్యమని అధికారులు అంటున్నారు. ఏప్రిల్ 30 తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకున్న రేషన్ కార్డుదారులు మాత్రమే ప్రయోజనాలు పొందనున్నారు. తరువాత ఈకేవైసీ పూర్తి చేసుకోని రేషన్ కార్డు దారులకు బియ్యం, సహా రేషన్ సరుకులు అందించరు. అలాంటి రేషన్‌కార్డులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ ఈకేవైసీ ప్రక్రియను డీలర్లను సంప్రదించి పూర్తి చేయవచ్చు. గడువు ముగుస్తుందని మార్చి నెలాఖరులో రేషన్ షాపులకు క్యూ కట్టడం, ఆన్ లైన్ పోర్టల్ లో ప్రయత్నించడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం మరో నెలల రోజులు ఈకేవైసీ గడువు పొడిగించింది. రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించి వ-ఐజఅ ప్రక్రియను సులభంగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి తేదీ వరకు ఎదురుచూడకుండా వీలు చూసుకుని, సాధ్యమైనంత త్వరగా రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని కార్డు రద్దు అవకుండా, లేక రేషన్ సరుకులు నిలుపుదల చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా తప్పకుండా ఈకేవైసీ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరులోగా చేసుకుని



లబ్ధిదారులు కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని సూచించారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి సన్న బియ్యం అందిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిసిందే. కొత్త రేషన్ కార్డులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అప్లికేషన్లు పరిశీలించి జారీ చేస్తూనే ఉంటామన్నారు. రెండు రకాలుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది ప్రభుత్వం.

ఇదివరకే ఉన్న వారి కార్డులను సైతం అప్ డేట్ చేసి ఏటీఎం, పాన్ కార్డు తరహాలో ఉండే కార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు.

## పరిధికి మించి వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు

రంగారెడ్డి : తమ పరిధికి మించిన వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పట్టణంలో స్థానిక డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తదితర సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు జరిపారు. పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తున్న నాలుగు ఆర్ఎంపి పిఎంపి క్లినిక్ లను తనిఖీ చేసి సీజ్ చేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న కీర్తి పాలీ క్లినిక్, ప్రజా వైద్యశాల, రాజా మెడికల్ హాల్ వెనుక భాగంలో ఉన్న దవాఖాన, మనిశ్విని క్లినిక్ లను సందర్శించి డాక్టర్ వెంకటేశ్వరరావు వాటిని సిస్ చేశారు. కీర్తి క్లినిక్ పై డాక్టర్ రాజు అని పేరు రాసుకోవడం జరిగిందని ఇది తప్పని డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు క్లినిక్ లకు షోకాజ్ నోటీసులు జారీ



చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రాథమిక వైద్యం చేయకుండా ఇష్టం వచ్చినట్లు పరిధి దాటి మరి కొందరు వైద్యం చేస్తున్నారని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పరిధికి మించి వైద్యం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు. ఆర్ఎంపీలు పీఎంపీలు డాక్టర్ అనే పదాన్ని అసలు వాడుకోవద్దని హెచ్చరించారు.

## అనంతగిరిలో 500 ఏళ్ల నాటి శిలాశాసనాలు

వికారాబాద్ : భారత దేశం అనేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు పుట్టినిల్లు. దేశాన్ని పాలించిన అనేక మంది రాజులు దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. అయితే వాటికి సంబంధించిన ఆనవాళ్లు అప్పుడప్పుడు బయట పడుతున్నాయి. తాజాగా తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లా అనంతగిరిలోని నరసింహులగుట్ట వద్ద భారత పురావస్తు సర్వే సంస్థ బృందం 1517 అఇ నాటి 500 సంవత్సరాల పురాతన తెలుగు శిలా శాసనాన్ని కనుగొంది. ఈ శాసనం స్థానిక హిందూ దేవతలను స్తుతిస్తూ, అనంతగిరి కొండపై విష్ణు ఆలయ నిర్మాణాన్ని నమోదు చేస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్‌లోని లంకమల రిజర్వ్ ఫారెస్ట్‌లో 800 నుండి 2000 సంవత్సరాల నాటి శాసనాలు కనుగొన్న కొన్ని నెలల తర్వాత జరిగింది. ఈ సర్వేలో మెగాలిథిక్ కాలం (ఇనుప యుగం) నాటి శిలా కళాఖండాలు కూడా బయటపడ్డాయి. మూడు శిలా ఆశ్రయాలు కనుగొనబడ్డాయి, వీటిలో ఒకదానిలో జంతువులు, రేఖాగణిత నమూనాలు, మానవ బొమ్మలతో కూడిన చరిత్రపూర్వ చిత్రాలు ఉన్నాయి

# బోయిన్ పల్లి మార్కెట్ లో ప్రక్షాళన పర్వం

## - చెకచెక పావులు కదుపుతున్న మార్కెట్ కమిటీ





కంటోన్మెంట్ ఏప్రిల్ 07 (ప్రజాకలం ప్రతినిధి): బోయిన్ పల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు ను ప్రక్షాళన చేసేందు రంగం సిద్దమైంది. ఇన్నాళ్ల వరకు కొనసాగిన విధానాలు ఇక పై చెల్లుబాటు కాదని మార్కెట్ కమిటీ చైర్మన్ హెచ్చరించారు. మార్కెట్లో పారదర్శకత కొనసాగుతుందని స్పష్టం చేశారు. కూరగాయల రైతులు ఏజెంట్ చేసే మోసాలకు మోసపోకుండా రైతులకు న్యాయం చేయడం, ప్రభుత్వానికి మార్కెట్ ద్వారా ఆదాయం పెంపు మరో వైపు ఇలా ఒక్క దెబ్బతో రెండు విధాల లాభం చేకూరేలాగా కార్యాచరణ చేపట్టారు. మరోవైపు మార్కెట్ లో కమిషన్ ఏజెంట్ల కూడా ముఖ్యమే కానీ వారు చేసే వ్యాపారం మార్కెట్ నీమ నిబంధనలకు లోబడి సాగితే సరే, లేదంటే వేటు తప్పదని తెలుస్తుంది..గత కొన్ని ఏళ్లుగా కూరగాయల కమిషన్ ఏజెంట్ల ఆధిపత్యం చలాయించారు. తాజా నిర్ణయంతో వారికి చిక్కులు తప్పవని తెలుస్తోంది. ఎవరు పేరుతో వ్యాపార లైసెన్స్ తీసుకున్నారు వారు మాత్రమే (ఎలక్ట్రానిక్ పద్ధతి) మార్కెట్ యార్డ్ కి కట్టవలసిన సొమ్మును కరెంటు ఏకౌంటు ద్వారా ప్రభుత్వానికి ఏజెంట్ చెల్లించాలి. లైసెన్సుదారుడు మాత్రమే తమ వ్యాపారం కొనసాగించాలంటే తాక్పట్టి పుస్తకం తీసుకోవాలి. అందుకు భిన్నంగా మార్కెట్లో పార్ట్నర్ షిప్ తో రెండు అంతకంటే అధికంగా కాంటాలు ఏర్పాటుచేసి రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తారా అంతే, తాజాగా ఈ విధానం తో చెక్ పెట్టాలని మార్కెట్ కమిటీ తేల్చి చెప్పింది. దీనితో మార్కెట్ లో ఎంత మందికి లైసెన్స్ కలిగిన వారు ఉన్నది,ఎంత మండి పార్ట్నర్ షిప్ లో కార్యకలాపాలు చేస్తున్నారు అన్న విషయం పై ఆరా తీస్తున్నారు. ఇప్పటికే 174 గుత్తే దారులకు నోటీస్ లు జారీ చేశారు. కానీ వాటికీ ఎంత మంది సమాదానం ఇచ్చారు అన్నది ప్రశ్నర్థంగా ఉంది. అట్టి వివరాలను మార్కెట్ కమిటీ సెక్రటరీ బయట పెట్టలేదు. A1 లో అధిక సంఖ్యలో వ్యాపార కార్యకలాపాల నిర్వహించే వారిపై మార్కెట్ అధికారులు దృష్టి పెట్టినట్టు, పార్ట్నర్ షిప్ లో నడుస్తున్న కాంటాలను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఇదే విషయం పై సదరు గుత్తేదారు సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లారు. మాట్లాడుతా అని వివరణ ఇచ్చారు. మార్కెట్ లో రైతులు, కమిషన్ ఏజెంట్ల మధ్య ఎటువంటి లావాదేవీలు జరిగినా పూర్తి స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేపట్టారు. పూర్తి స్థాయిలో ఆన్ లైన్ విధానం కు శ్రీ కారం చుట్టేందుకు చర్యలు తీసుకునే ఆలోచనలో మార్కెట్ వర్గాలు తెలిపారు. మార్కెట్ లో జరిగే ప్రతి లేవాదేవి తెలియాలి, రైతుకు న్యాయం జరగాలి,మార్కెట్ కు ఆదాయం రావాలి అన్న కోణంలో ముందుకు మార్కెట్ కమిటీ కదులుతు న్నారు. మార్కెట్ లో తమ మార్క్ కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని ఏళ్లుగా మార్కెట్ ను ఏళుతున్న లైసెన్ ఎజెంట్లు ఇక పై చెక్ పెట్టినట్లే అని తెలుస్తుంది. మార్కెట్ లో తాజాగా చోటు చేసుకున్న గందరగోలం పరిస్థితి తెలిసిందే. కాగా ఈ సంఘటన తో మార్కెట్ ప్రక్షాళనకు కారణం అని గుస గుసలు వినిపిస్తున్నాయి..




# ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుంది

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 07.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 54 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో ఘనంగా ఎడ్ల బండ్లు ట్రాక్టర్ల ప్రదర్శన

## - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మేకపోతుల బండి



ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో సోమవారం గ్రామస్తులు పెద్దమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ఏర్పాటు చేసిన మేకపోతుల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో నల్ల పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొప్ప కార్మిక నాయకుడిని కార్మిక వర్గం కోల్పోయింది

## సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్

## బి. దత్తు నాయక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి

మహేశ్వరం, ఏప్రిల్ 07,(ప్రజా కలం)

డిఫెన్స ఏ ఐ డి ఈ ఎఫ్ జాయింట్ సెక్రెటరీ కామ్రేడ్ జిటి గోపాల్ రావు అకస్మాత్తుగా



మరణం కార్మిక వర్గానికి తీరని లోటని సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్ బి. దత్తు నాయక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి అన్నారు. వారి భౌతికయానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మిక హక్కుల కోసం జీవితకాలం మహోన్నతమైన పోరాటం చేసినటువంటి గొప్ప నాయకుడు జీటి గోపాల్ రావు ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవేంద్ర గౌడ్ రాజు, యాదగిరి నరసింహ సాయి పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది

## సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ

గజ్వేల్:07మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఉంటుందని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మన దగ్గర ఎన్ని కోట్లు డబ్బులు ఉన్నా మంచి ఆరోగ్యం లేకుంటే వృధా అని ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2025 థీమ్ ప్రకారం ఒక మంచి ఆరోగ్యకరమైన జీవితంతో ప్రారంభమై భవిష్యత్తు ఆశాజనకంగా ఉండాలన్నా రు. మానవుడు శారీరకంగా, సాంఘికంగా, సామాజికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, ఆరోగ్యంగా, ఉండాలని నిజ జీవితంలో దినచర్య క్రియాశీలకమైందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు, కలుషితమైన గాలి, ఆరోగ్యానికి ముప్పుఅని పిలుపునిచ్చార. హాస్పిటల్ లో తాము ఎల్లప్పుడూ అందుబాటులో




ఉంటామని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడమే తమ లక్ష్యం అన్నారు. నర్సింగ్ సూపరిండెంట్ స్వరూప రాణి మాట్లాడుతూ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం తేవాలని వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యాన్ని తన చేతిలో ఉంచుకోవాలని, వైరల్ ఇన్ఫెక్షన్లు బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు లేకుండా చూసుకోవాలన్నారు. ఏమైనా అనారోగ్య పరిస్థితులు ఉంటే దగ్గరలో ఉన్న ఆశ వర్కర్ ను ఏఎన్ఎం సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏంఓ డాక్టర్ రాము డ్యూటీ డాక్టర్ నవ్య రావు డాక్టర్ తర్జని, హెడ్ నర్సులు విజయలక్ష్మి, శారద, జగదాంబ ,రోజూలిన్ వరలక్ష్మి, ఐసిఎన్.ఓ ,మెహరాజ్ ఫార్మసిస్టులు నర్సింలు, శ్రీనివాసచారి, విమల, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీలత, రమేష్, నర్సింగ్ ఆఫీసర్స్ వరలక్ష్మి, సునీత ,షాహిన్, నజీర్ హెల్త్ అసిస్టెంట్స్ దేవసాని వాసుదేవ్, నాగరాజు ,పాల్గొని ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతిలో ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యంగా ఉందామని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిద్దామని, ఆరోగ్య సమాజానికి పునాదులు వేద్దాం అంటూ అని నినాదాలు చేస్తూ హాస్పిటల్ సిబ్బంది ప్రజలకు, రోగులకు అవగాహన కల్పించారు.

## అల్మాజిపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో...

# గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్, వెంకటాపూర్



గ్రామాల్లో సోమవారం గ్రామ దేవతలైన ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, పంగిడి మైసమ్మ అమ్మవార్లకు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి, అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల, డీజే చప్పుళ్ల మధ్య శివ సత్తులు నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవార్ల ఆలయాల వరకు వెళ్లారు. అనంతరం ఆలయాల చుట్టూ బోనాలు ఎత్తుకొని ప్రదక్షిణలు నిర్వహించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. అల్మాజిపూర్ గ్రామంలో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హాజీపూర్ తండాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాలో సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ క్యాంపును ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్యాంపులో భాగంగా పరిసరాల శుభ్రత, ఇంటింటి సర్వే, మొక్కల పెంపకం లాంటి కార్యక్రమాలు నిర్వహించి తండాను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని ఆయన విద్యార్థులకు సూచించారు. క్యాంపు మొదటి రోజులో భాగంగా కళాశాల విద్యార్థులు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణను శుభ్రం చేసినట్లు ఎన్ఎస్ఎస్ పిఓ యూనిట్ వన్ ఇన్చార్జి చంద్రకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రకాంత్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శంకరయ్య, ఐ టీఎస్ కేసి ఇన్చార్జ్ శివ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# గండి మాసానిపేటలో పిపిసి ప్రారంభం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 7 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని గండి మాసానిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక ఆర్డిఓ ప్రభాకర్ ఏఎంసి చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు తో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మ్యాచర్ వచ్చేలా ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించా లన్నారు. తద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొంది రైతులు లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సురేష్, క్లస్టర్ ఆఫీసర్ నర్సింలు, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు గోపికృష్ణ, లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ శంకరయ్య, సొసైటీ సీఈవో విశ్వనాథం, ఏఈఓ సతీష్, సొసైటీ సిబ్బంది మల్లేష్, దాసు, కృష్ణ, గ్రామ పెద్దలు శ్రవణ్ కుమార్, తిరుపతి, స్థానిక రైతుల పాల్గొన్నారు.



# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎస్సై మహేష్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ తో కలిసి ఎస్సై బొజ్జ మహేష్ ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఈ సెంటర్ల ప్రారంభంతో స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుబాటులోకి రావడంతో పాటు కేసులు కోర్టుకు వెళ్లకముందే పరస్పర సహకారంతో పరిష్కార మార్గాలు కనుగొనడం సులభతరం అవుతుందన్నారు. న్యాయ సేవ ప్రాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమ్యూనిటీ మీడియా సెంటర్లను నేటి రోజున ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డి న్యాయశాఖ పరిధిలోని ఎల్లారెడ్డి గాంధారి నాగిరెడ్డిపేట్ లింగంపేట మండలాల్లో సైతం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లో స్థాపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు శ్రీనివాసాచారి, గుడిపల్లి ప్రతాపరెడ్డి, సంగప్ప, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ హరి హర శివరాజ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

-ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**శామీర్ పేట / ఏప్రిల్ 07 ( ప్రజా కలం ప్రతినిధి ) :**

మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలంలో శ్రీ హరి హర శివరాజ దేవాలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయంలో ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు తిగుళ్ళ సంతోష్ శర్మ భక్తులతో సత్యనారాయణ స్వామి వ్రతం చేయించారు. పూజ అనంతరం ఆలయ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు. స్వామివారి పూజలో పాల్గొన్న వివిధ ప్రాంతాల భక్తులకు, గ్రామ భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ , దియా రెడ్డి, శ్రీ హరి హర దేవాలయ చైర్మన్ వంగా శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగా లక్ష్మారెడ్డి, తుము వేణుగోపాల్, ఆలయ సభ్యులు జెర్రిపోతుల నరసింహులు, మేడిపల్లి బాలరాజ్, రంపల్లి మహేశ్వరి, మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఉపసర్పంచ్ వంగా వెంకటరమణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ర్యకల రాజేంద్రప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగా భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ర్యకల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు టేకుల ప్రవీణ్ రెడ్డి, నాయకులు రాంపల్లి హరిబాబు గౌడ్, నరసింహా రెడ్డి, చెక్కల నరసింహులు, శ్రీశైలం, వినోద్ రావు, గ్రామ భక్తులు, పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొని స్వామి వారి వ్రతం విజయవంతం చేశారు.

# గుర్రపు డెక్క ఆకు తొలగింపు

వలిగొండ ఏప్రిల్ 07 ప్రజాకలం: హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాల్లో నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి మండల పరిధిలోని సంగెం (భీమలింగం) మూసి ఉధృతంగా ప్రవహించడంతో మూసీలో కొలువై ఉన్న భీమలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారినీ



గుర్రపు డెక్కా ఆకు కప్పేయడంతో భక్తులకు ఇబ్బందిగా మారింది...భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సురకంటీ మరళీదర్ రెడ్డి తన స్వంత నిధులతో జేసిబిల సాయంతో గుర్రపు డెక్క ఆకును తొలగించారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ భీమలింగం కాలువ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి రెండు కోట్లు నిధులు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందుకే త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జక్కల వెంకటేష్,పడమటి వెంకటరెడ్డి, గర్దాసు మధు,మేకల మల్లేష్, ఉదయ్,శశికుమార్,భాస్కర్, సతీష్,తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వలిగొండ ఏప్రిల్ 07 ప్రజాకలం:శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి వివాహ వేడుకలు కనుల పండుగగా సాగింది.వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా



నిర్వహించారు.స్వామి వారి కళ్యాణానికి జక్క వెంకట్ రెడ్డి సరిత,కూరపాటి శ్రీనివాస్ కవిత దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.బుగ్గ అశోక్ శ్రావ్య దంపతులు సీతమ్మ వారికి పుస్తే మట్టెలు తీసుకొచ్చారు..అనంతరం భక్తులు స్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు..కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు కరీంనగర్ కు చెందిన బోల్నెనీ సంపత్ రావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రవీణ్,ఆలేటి మహేష్,బుగ్గ కృష్ణ,బందారపు నరేష్, మారబోయిన చంద్రశేఖర్, మెరుగు కృష్ణ,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పూర్ గ్రామ పంచాయితీ ముందు కార్మికుల వంట వార్పు

శామీర్ పేట / ఏప్రిల్ 7 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం వంట వార్పు చేసుకొని భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..... ఐదు నెలలుగా జీతాలు రాక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఇంట్లో గడవని పరిస్థితి నెలకొందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయితీ కార్మికులకు ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఇట్టబోయిన పోచయ్య, కృష్ణ, శంకరయ్య, అర్జున్, కవిత, నర్సమ్మ, లక్ష్మి, అనసూయ, సబితా, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి -ప్రజావాణి లో 82 ఫిర్యాదులు





**మేడ్చల్ జిల్లా, కలెక్టరేట్ / ఏప్రిల్ 07 ( ప్రజా కలం ప్రతినిధి) :**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (82 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రజాభవన్ నుండి ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను త్రిప్పి పంపే సందర్భంలో ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 డివిజన్ చింతల్ లో జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వల్లభయ్ పటేల్ నగర్ నుండి వివేకానంద నగర్ వరకు చేపట్టిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉస్మాషాకీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వివేకానంద నగర్ రేషన్ షాపులో ప్రజకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కడుపు తీపి తీరుస్తుందన్నారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.... కుల, మత, ప్రాంత, లింగ, ధనిక, పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు




బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడి జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో సన్నాహక సమావేశం, పాదయాత్రల్లో బీజేపీ పార్టీ అసమర్థత పాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పండరి రావు, మహిళ అధ్యక్షురాలు కమల, మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ సుల్తాన్, జేమ్స్, టిల్లు, నాగరాజు, అరుణ్, బిల్లా, పృథ్వీ, నజీర్, విజయ్, నాగమణి, సరిత, రోజా, చెన్నమ్మతో పాటు డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విసిడికి విరుద్ధంగా పి.ఎస్ ను

# ముట్టడించిన గౌడజనం

### గౌడ జాతిని హిందూ మందిరంలోకి నిరాకరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 07:

నిజామాబాదు జిల్లాలోని ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గాల్లోని అనేక గ్రామాల్లో




గత ఎన్నో ఏళ్ళుగా విడిసిల ఆధిపత్య తీరు అడ్డు అదుపులేకుండా పోతున్నాయి. తోడుగా అగ్రకుల రాజకీయ నాయకులు నిమ్మకు నేరేత్తినట్లు వ్యవహారిస్తున్నారని పలు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అందులో భాగంగానే ఏర్గట్ల మండలం తాళ్ళారాంపూర్ ఊరిలోని గౌడ కులస్తుల ఈతకల్లు విషయమై వీడీసీ సభ్యులకు మధ్య గత కొంత కాలం నుంచి గొడవలు జరిగాయి. ఇట్టి అంశంపై ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో గీతాకార్మికులు పలువురిపై కేసులు పెట్టారు. అయితే వాటిని సాకుగా చేసుకొని ఆధిపత్య కక్షతో ఆదివారం రామనవమి కావడంతో హిందూ ఆలయంలో పూజలు నిర్వహించడం కోసం వెళ్లిన “గౌడ మహిళల్ని గుళ్ళోకి రావద్దంటు మీకు పూజలు నిర్వహించనని” అర్చకులు (బ్రాహ్మణులు) ఖరాఖండిగా చెప్పి వెనక్కి పంపారు. ఇది ఘోర మానసిక అన్యాయం. తమ ఆధ్యాత్మిక హక్కు నిరాకరణ. దీనికి జవాబుగా వందల సంఖ్యలో గౌడజాతి జనం తమ గ్రామం నుంచి భారీ ఊరేగింపుతో తరలి వచ్చి పోలీస్ స్టేషన్ (పి.ఎస్)ను ముట్టడించారు. హిందూ పండగ రోజున రామాలయంలో కుంకుమార్చన చేయనీయకుండా తమ ఆధ్యాత్మిక హక్కును, మానసికంగా అవమానపర్చిన పూజారులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజ్యాంగ విరుద్ధమైన గ్రామ వీడీసీని తక్షణమే రద్దు చెయ్యాలని స్టేషన్ ఎదుట బైఠాయించారు. మహిళల న్యాయ పోరాటానికి జిల్లా అంబేద్కర్ సంఘాలు, బీసీ సంఘాలు మద్దతు పలికాయి.



# అంగన్వాడి చిన్నారులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

100 రోజులు కార్యక్రమం నిర్వహణ లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని అనంతరం గ్రామము లో అంగన్వాడీ 1& 2 కేంద్రాలను సందర్శించారు

యాదాద్రి భువనగిరి : ఏప్రిల్ 7 ( ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా లో అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు ఉచితంగా కంటి



పరీక్షలు నిర్వహించలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రాష్టియ బాల స్వస్ట్ కార్యక్రమం బృందాలకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పాలనధికారి హన్మంత రావు, వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ మనోహర్ సూచనలు మేరకు సోమవారం నుండి 100 రోజులు కార్యక్రమం నిర్వహణ లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని అనంతరం గ్రామము లో అంగన్వాడీ 1 %ు% 2 కేంద్రాలను సందరచించారు. అంగన్వాడీ 1 లో 62 అంగన్వాడీ 2 లో 63 స్రీనింగ్ చేయించారు,. చిన్నారులలో పోషకారాలోపము వలన జన్యు పరమైన దృష్టి లోపం వస్తున్నాయని తెలిపారు, తల్లి తండ్రులు తమ పిల్లలకు బాల వర్ధకమైన పోషకహారం ఆహారం అలవాటు భాగంగా చిన్నప్పటి నించి తినిపించాలని తెలిపారు,

# ప్రజావాణికి 70 ఫిర్యాదులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 07:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# నేడు మత విద్వేషాలకు పునాది వేస్తున్న బీజేపీ ప్రభుత్వం

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్

**కందుకూరు, ఏప్రిల్ 07, (ప్రజా కలం)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల్ గుమ్మడవెల్లి మరియు మాదాపూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ మరియు జెడ్పి ఫ్లోర్ లీడర్ మాజీ ఏనుగు జంగారెడ్డి కందుకూర్ మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి కందుకూరు మండల్ ఇంచార్జి పెంటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం అన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ ని అవమానించడం జరుగుచున్నరు. దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశం భారత దేశం అని తెలియజేయడం జరిగింది. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం,సౌభ్రతుత్వం పట్ల పాద యాత్ర చేసి దేశ ప్రజలను చైతన్య వంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాం గాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నిం చాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నా రు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంక టేష్ గౌడ్, నాయకులు అందుగుల సత్యనా రాయణ అఫ్జల్ బేగ్, సరికొండ జగన్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ సయ్యద్ అజీజ్, సులేమాన్, దంతోజు నర్సింహా చారి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అండెకర్ సురేందర్, పల్స శ్రీనివాస్ మహేందర్, మంద సాయిలు ఆదిమూలం శ్రీకాంత్, వరికుప్పల బాబు, బుక్క పాండు రంగారెడ్డి,గాదె కుమార్, మిగడ శేఖర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు అభినవ యూత్ అసోసియేన్ కి ఉత్తమ పురస్కారం

### హరీష్ రావు చేతులమీదుగా అవార్డు తీసుకున్న అధ్యక్షుడు జోగు రవీందర్

**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 07, (ప్రజా కలం ప్రతినిధి)**

ఫెడరల్ రీసెర్చ్ అండ్ రీకాగో నేషన్ కౌన్సిల్ సంస్థ వాళ్లు నిర్వహించిన గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు-2025 కార్యక్రములో భూదాన్ పోచంపల్లి కి చెందిన అభినవ యూత్ అసోసియేషన్ వారు ఉత్తమ సామజిక సేవ అవార్డు కి ఎంపికై ఈ అవార్డు హైదరాబాద్ గచ్చిబౌలి లోని లే మెడిరియన్ లో ముఖ్య అతిథి ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా



అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ ఈ అవార్డుని అందుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ గారు మీడియాతో మాట్లాడుతూ మా సామాజిక,సాంస్కృతిక సేవా కార్యక్రమాలని గుర్తించి మాకు ఈ అవార్డు అందించిన ఎఫ్ ఆర్ ఆర్ సి వాళ్లకి ధన్యవాదాలు తెలియజేస్తూ 2018 లో యూత్ ఏర్పాటు చేసి మొదటిలో ఒక పేద కుటుంబం కి 10,000/- సహాయం చేయడంతో మొదలైన మా ప్రయాణం పేద ప్రజలకి మరింత సహాయం చేయాలి అని ఆలోచనలతో మిలాప్ ఆప్ సహాయం తో ఫండ్స్ రైస్ చేస్తూ దాదాపు ఆపదలో,నిరుపేద ఉన్న ఒక 25 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇవె కాకుండా సామాజిక ,సాంస్కృతిక నిర్వహించము ,ఈ అవార్డు మా యూత్ కి మరింత బాధ్యత పెంచింది భవిషత్తు లో కూడా ఇలానే ఎన్నోసేవ కార్యక్రమంలతో ముందుకు వెళ్తాము అని తెలియజేస్తూ. మాకు ప్రేరణ ఇచ్చిన శివాజీ యువజన సంగం వారికీ మరియు మా మీద నమ్మకం ఉంచి ఫండ్స్ రైస్ లొ సహాయం చేసిన ప్రతిఒక్కరికి,మా ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న పోచంపల్లి విలేకరులకి పోచంపల్లి ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డు వారందరికీ అంకితం అని తెలియజేశారు .

# మైనర్ల చేతికి వాహనాలిస్తే.. ఇక జైలుకే..!

**-తల్లిదండ్రులూ జర జాగ్రత్త**

**-జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్**

**-మైనర్లపై కీలక నిర్ణయం తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు..**





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ ఏప్రిల్ 07 (ప్రజా కలం)**

నిజామాబాద్ జిల్లాలో రోడ్డెక్కితే చాలు లైసెన్స్ కు అర్హత లేని పిల్లల డ్రైవింగ్ దృశ్యాలు కళ్లెదుటే కనిపిస్తాయి. కార్యాలయాల్లో దింపేం దుకు ఉద్యోగులు తమ పిల్లలకు వాహనం అప్పగించడం, బజారుకు వెళ్లి సరుకులు తెచ్చేందుకో, ఇతర పనుల కోసం బండి ఇవ్వడం సర్వసాధారణంగా మారింది. నగరంలో నిత్యం కనిపించే దృశ్యాలివి. మైనర్లు నగరంలో అనేక మంది అమాయకులను బలి తీసుకోవడం తో పాటు వాళ్లూ ప్రాణాలు కోల్పోతున్నారు. పిల్లల నిర్లక్షపు డ్రైవింగ్తో ప్రమాదాల బారిన పడడమే కాకుండా, ఇతరులను సైతం ప్రమాదాల కు గురిచేస్తున్నారు. ఇలా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణ మవుతున్న ఘటనలు అధికమవుతున్నాయి. కన్నవారికి తీరనివేదన మిగుల్చుతున్నారు. మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదని అందరికీ తెలుసు. అయిన ఎవరూ పక్కాగా పట్టించుకోవ ట్లేదు. ఈ పరిస్థితులన్ని పరిగణనలోకి తీసుకున్న సిటీ ట్రాఫిక్ ఏసిపి కీలక నిర్ణయం తీసుకున్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్లు చిక్కితే ఆ వాహనం రిజిస్ట్రేషన్ను రద్దు చేయనున్నారు. దీనికి సంబంధించిన స్పెషల్ డ్రైవ్ ప్రారం భమైందని ఆయన ప్రకటించారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీలో ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడగా వారి యొక్క వాహనాలు అదుపులో తీసుకొని, వారి యొక్క కుటుంబ సభ్యులను పిలిచి, ట్రాఫిక్ ఏ.సి.పి నారాయణ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ సమక్షంలో మైనర్లు మరియు వారి యొక్క తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సదరు ఐదుగురు వాహన యజమానులకు జరిమా నాలు విధించారు. ఇవేకాకుండా కళాశాలల్లో అవగాహనాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలు, లేజర్ గన్, సామాజిక మాధ్యమాలు, సిగ్నల్ జంప్ ల ద్వారా మైనర్ డ్రైవర్లను గుర్తించి ఛలాన్లు విధిస్తున్నారు. ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని మోటారు వాహన సవరణ చట్టం ప్రకారం భారీ జరి మానాలు విధించేందుకు పోలీసులు సిద్ధమ య్యారు. జరిమానా.. మూడేళ్ల జైలు శిక్ష.. ఇక నుంచి మైనర్లు వాహనము నడిపితే తల్లిదండ్రులపై, సంరక్షకులపై, వాహన యజ మానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. అలాగే రూ. 25 వేల వరకు జరిమానా విధిస్తామని, వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

# కలెక్టర్ అంటే గిట్లుండాలి

- పారిశుద్ధ్య కార్మికుని ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్
- మంచికి మానవత్వానికి నిలువెత్తు రూపం కలెక్టర్ రాహుల్ రాజ్
- ఇలాంటి అధికారి మా జిల్లాకు రావడం మా అదృష్టం అంటున్న జిల్లా ప్రజలు



**మెదక్ ఏప్రిల్ 07(ప్రజాకలం ప్రతినిధి)**

కలెక్టర్ అంటే గిట్లుండాలి,పారిశుద్ధ్య కార్మికుని ఇంట్లో జిల్లా కలెక్టర్ భోజనం చేయడం వాళ్లతో కలిసి సంతోషంగా మాట్లాడడం,మంచికి మానవత్వానికి నిలువెత్తు రూపమే కలెక్టర్ రాహుల్ రాజ్,ఇలాంటి అధికారి మా జిల్లాకు రావడం మా అదృష్టం అంటున్న జిల్లా ప్రజలు.మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికుడు దుర్గ రాజు గృహంలో సోమవారం దుర్గరాజు కుటుంబం సభ్యులతో కలిసి రేషన్ దుకాణాల్లో ఇచ్చిన సన్న బియ్యం అన్నంతో కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు మాట్లాడుతూ సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని సన్న బియ్యం అన్నంతో కడుపునిండా తింటున్నామని,ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగపడుతుందని,మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు.



అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమల వుతుందని అంతేకాకుండా సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని,గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని, క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామాన్ని సందర్శించడానికి రావడం జరిగిందని,సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా వివరించారు. జిల్లా ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, కొల్చారం ఎంపీడీవో, ఎంపీవో,రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విటల్,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంధాలు నమ్మకంను వివరించే చేరసాల

**హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజాకలం ప్రతినిధి):**

ప్రేమానురాగాలు కుటుంబ బంధాలు నమ్మకాలు కరవైపోతున్న నేటి సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రాన్ని ఈ వేసవిలో విడుదల చేస్తున్నట్లు చెరసాల మూవీ యూనిట్ తెలిపింది.నమ్మకం, కుటుంబ బంధాలు గురించి వివరించే చిత్రమని సినిమా డైరెక్టర్ రామ్ ప్రకాష్ వెల్లడించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన టీజర్ విడుదల కార్యక్రమంలో చిత్ర యూనిట్ తో కలిసి పాల్గొన్నారు. గత నాలుగు వేలుగా ఈ చిత్రాన్ని పూర్తిచేసి విడుదల చేసేందుకు శతవిధాలుగా ప్రయత్నం చేసినప్పటికీ ఏప్రిల్ 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు కొత్త తరాన్ని పరిచయం చేస్తున్నట్లు తెలిపిన ఆయన వారందరూ కన్నడ చిత్ర పరిశ్రమలో రాణిస్తున్న వారని వివరించారు. మహిళల చుట్టూ తిరిగే ఈ కథ తో సమాజానికి మంచి సందేశం ఇవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్రంలో రొమాంటిక్ లవ్, థ్రిల్లర్, కామెడీ తెరమీద చూడాల్సిందే అన్నారు. కథలు దమ్ముందని దాని ద్వారా ప్రేక్షకులను రెండున్నర గంటల పాటు థియేటర్లో కూర్చుని పెట్టే సత్తా ఉందని డైరెక్టర్ ధీమా వ్యక్తం చేశారు. కథ విన్న వెంటనే ప్రొడ్యూసర్ గా తన పూర్తి సహకారాన్ని అందించినట్లు ప్రొడ్యూసర్



అంజమ్మ తెలిపారు.

**చెరసాలు కుటుంబ కథ :** కుటుంబ సంబంధాలు, ప్రేమ, నమ్మకం యొక్క విలువలు ఎలా ఉండాలో చెరసాల చిత్రం ద్వారా చూపించినట్లు హీరో శ్రీజత్ వివరించారు. చిత్ర నిర్మాణంలోనే తెలుగు నేర్చుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com